

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మరో అడుగు పెరిగిన మూసీ ప్రాజెక్ట్ నీటిమట్టం

జిల్లాలో రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్ట్ నీటిమట్టం బుధవారం సాయంత్రానికి మరో అడుగు పెరిగి 636.10 అడుగులకు చేరింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 645అడుగులు(4.46టీఎంసీలు) కాగా, ఎగువ నుంచి 634క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. 7



జయ హనుమాను..

జ్ఞానగుణసాగర

- సంబంధాల్లో భక్తి
- అలవాట్లలో క్రమశిక్షణ
- కష్టాల్లో ధైర్యం
- విజయంలో వినయం
- ఆచరణలో ఉద్దేశ్యం
- హనుమాన్ మనకందించే విలువలు
- నేడు హనుమాన్ జయంతి

శ్రీరాముడి పరమ భక్తుడు హనుమంతుడు దేహబలంలోనే కాదు జ్ఞానగుణసాగరుడు సైతం. నిస్వార్థ సేవ, వినయం, క్రమశిక్షణ, అచంచల విధేయతకు ప్రతిరూపం. నేటి పోటీ ప్రపంచంలో ఆధునిక తరం మహాశక్తిమంతుడైన ఆయన నుంచి నేర్చుకోవాల్సివి చాలానే ఉన్నాయి.

6 ● భూదాన్‌పోచంపల్లి

పథకం ఆదర్శం

పనులు ఆలస్యం

- 'అమ్మ ఆదర్శ పాఠశాల' పనుల తీరిది
- కొన్నిచోట్ల వేగంగా.. మరికొన్ని చోట్ల అసంపూర్ణంగా నిర్వహణ



మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనం పనులు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం 'అమ్మ ఆదర్శ పాఠశాల' కమిటీలను ఏర్పాటుచేసింది. ఈ కమిటీల్లో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇచ్చి పనులు అప్పగించింది. అయితే గత విద్యాసంవత్సరంలో ప్రారంభించిన ఈ పనులు నేటికీ పూర్తికాలేదు. కొన్ని చోట్ల వేగంగా పనులు నిర్వహించగా, మరికొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా నిలిచాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తిచేస్తే పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరుతాయి.

నార్కట్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల (ఏఏపీఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు కొన్ని చోట్ల పూర్తికాగా, మరికొన్ని చోట్ల అసంపూర్తిగా మిగిలాయి. చేసిన పనులకు బిల్లులు త్వరగా రావనే కారణంతోనే పనుల పూర్తిలో జాప్యం చేస్తున్నట్టు తెలుస్తోంది. నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 61 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పథకానికి 56 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గుర్తించగా, విద్యార్థుల సంఖ్య 10 మంది దాటిన వాటిని మాత్రమే ఎంపిక చేశారు. పాఠశాలల 'అమ్మ ఆదర్శ కమిటీ' చైర్మన్ల ఆధ్వర్యంలో, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో ఈ పథకాన్ని అమలు చేశారు. ఉపాధ్యాయులకు బోధనాపరంగా, విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా పనులు చేపట్టారు. బాల, బాలికలకు వేర్వేరుగా టాయ్‌లెట్ బ్లాక్‌లు, కిచెన్ షెడ్లు నిర్మించడం, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం, పెచ్చులూడే గదులకు మరమ్మతులు చేయించడం, మంచినీటి సరఫరా వనరులను మెరుగుపర్చే వంటి పనులను చేయాల్సి ఉంది. అందులో భాగంగా నకిరేకల్ నియోజకవర్గంలోని 56 పాఠశాలల్లో పనులను గుర్తించి సుమారు రూ.3కోట్ల అంచనాతో ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించారు. వీటిలో నార్కట్‌పల్లి మండలానికి రూ.96.25లక్షలు, చిట్యాల మండలానికి రూ.47.45లక్షలు, రామన్నపేట మండలానికి రూ.52.0లక్షలు, కట్టంగూర్ మండలానికి రూ.37లక్షలు, నకిరేకల్ మండలానికి రూ.46.50లక్షలు, కేతేపల్లి మండలానికి రూ.30లక్షలు పైగా అంచనాలు రూపొందించారు. కట్టంగూర్, చిట్యాల మండలాల్లో పనులు దాదాపు పూర్తికావస్తుండగా, మిగతా మండలాల్లోని పాఠశాలలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి కేటాయించిన నిధుల్లో కనీసం 50శాతం కూడా ఖర్చుచేయనట్టు తెలుస్తోంది. నార్కట్‌పల్లి మండలంలో 11 జడ్పీహెచ్ఎస్‌లకు సుమారు రూ.96.25లక్షలతో పనులకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు అంచనా రూపొందించారు. వీటిలో ఒక్క బీ.వెల్లెంల జడ్పీహెచ్ఎస్‌కు కలెక్టర్‌గా నారాయణరెడ్డి ఉన్నపుడు ప్రత్యేకించి రూ.20.25లక్షలు కేటాయించగా, పనులు దాదాపు పూర్తికావొచ్చాయి. మిగతా 10 పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా నిలిచాయి. చేసిన పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కాకపోతుండటంతో మిగతా పనులను పూర్తిచేసే విషయంలో అమ్మ ఆదర్శ కమిటీల బాధ్యులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని సమాచారం.

మిర్యాలగూడ, దేవరకొండ: మిర్యాలగూడ మండల పరిధిలో 99 ప్రభుత్వ పాఠశాలలు, తొమ్మిది ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. ఎనిమిది ఉన్నత పాఠశాలలు ఉండగా, పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్, బకల్వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉంది. ఇక్కడ మౌలిక వసతులు కొరవడ్డాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాళ్లగడ్డ, షాబునగర్ పాఠశాలలు లోతట్టు ప్రాంతంలో ఉండటంతో చిన్న చిన్న వర్షాలకు సైతం పాఠశాల ఆవరణలోకి వరద చేరి తరగదులకు రాకపోకలు తీవ్ర అసౌకర్యంగా మారుతోంది. తాళ్లగడ్డ ప్రాథమికోన్నత పాఠశాల, వాసవీ క్లబ్, ఎన్ఎస్పీ క్యాంప్ పాఠశాలలను ఎన్నారై వనమాల దుర్గాప్రసాద్ దత్తత తీసుకున్నప్పటికీ ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడటంతో ఇవి అభివృద్ధికి నోచుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. 'మన ఊరు-మనబడి' కింద పలు పాఠశాలల్లో చేపట్టిన అదనపుగదులు, మూత్రశాలలు, మరమ్మతుల పనులు అసంపూర్తిగా నిలిచాయి. పట్టణంలోని గాంధి పార్క్ పాఠశాల, ఎన్ఎస్పీ క్యాంపు, తడకమళ్ల, జప్తివీర్పగూడెం గ్రామాల్లోని పాఠశాల గదుల నిర్మాణ పనులు నిలిచాయి. వేములపలి మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఓ తరగతి గది పైకప్పు రేకులు పగిలాయి. మాడ్గులపల్లి మండలంలోని బొమ్మకల్, మాడ్గులపల్లి, ఇందుగుల పాఠశాలలో ఒకే తరగతిగది ఉండటంతో ఇక్కడ ఐదు తరగతుల విద్యార్థులు ఒక్కచోటే చదువుకోవడం ఇబ్బందిగా మారింది. పలు పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇంటి నుంచే బాటిళ్లలో నీరు తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దామరచర్ల మండలంలోని రాజగట్టు ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. పలు పాఠశాలల్లో మూత్రశాలలు కొరవడ్డాయి. పాఠశాలలు తెరిచేలోగా మౌలిక

మిగతా 8వ పేజీలో...

'ఇందిరమ్మ' ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- జిల్లాలో సుడిగాలి పర్యటన

కనగల్, మే 21 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. కనగల్ మండలంలోని తేలకంటిగూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం లోపు ఇళ్ల నిర్మాణం పనులు పూర్తి చేసి లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామానికి 107 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. 71 ఇళ్లకు గ్రౌండ్ అయినట్లు, 48 బేస్‌మెంట్ స్థాయి, 2 ఇళ్లు రూఫ్ దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కలెక్టర్‌తో మాట్లాడారు. ఏళ్ల తరబడిగా గుడిసెల్లో నివసిస్తున్న మాకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయటమే కాక నిర్మాణ పనులను త్వరితగతిన చేయిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సొంతింటి కల సాకారం కాబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, ఏఈ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు, బాగరాజు సైదులు, సురేష్, మదు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల తనిఖీ

పెద్దవూర: పెద్దవూర మండలంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి మండలంలోని చలకుర్తిలో గల ప్రభుత్వ భూమి (ఎన్ఎస్పీ)ని ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతివనాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్‌ను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో సుధీర్‌కుమార్, తహసీల్దార్ జె.శ్రీనివాస్‌రావు, ఎంఈవో రాము, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



కనగల్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠి

సాగర్‌లో పాత బీఈడీ కళాశాల పరిశీలన

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ హైలాన్‌కాలనీలోని పాత బీఈడీ కళాశాల భవనాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రాజశేఖర్ పరిశీలించారు. హిల్‌కాలనీలో బీసీ గురుకుల పాఠశాల ఆవరణలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తుండటంతో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండటంతో వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలను హైలాన్ కాలనీలో ఖాళీగా ఉన్న పాత బీఈడి కళాశాలలోకి మార్చాలని పలుమార్లు ప్రిన్సిపాల్స్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆమె బీఈడీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. అలాగే బీసీ గురుకుల పాఠశాల, వసతి గృహా లు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండటంతో విద్యార్థులు భోజనం చేయడానికి రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వసతిగృహం నుంచి పాఠశాలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆమె పరిశీలించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. ఆమె వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో నిర్వహించిన సభలో ప్రసంగిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ

దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రపన్నుతోన్న బీజేపీ

- హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ

నల్లగొండ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తోందని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బుధవారం రాత్రి నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ముస్లిం లా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చైర్మన్ ఖలీద్ సైఫుల్లా రహమానీతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు చట్టాన్ని వెనక్కి తీసుకునేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. పూలగుత్తిలాంటి దేశంలో ముస్లింలు అంటూ అందులో ఒక పువ్వును తీస్తే అది విచ్ఛిన్నం అవుతుందన్నారు. రాజ్యాంగంలోని కొన్ని ఆర్టికల్స్‌ను ఉపయోగించుకుని ముస్లింల హక్కుల కాలరాస్తే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని వ్యతిరేఖంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళనకు సిద్ధం కావాలన్నారు. అందులో భాగంగా ఈ నెల 25వ తేదీన జరిగే మానవహారంలో, జూన్ 1న ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఘాట్ వద్ద జరిగే ధర్నాలు చేయాలని బోర్డు నిర్ణయించినందున వీటిని విజయవంతం చేయాలన్నారు. ఈ సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ప్రసంగించారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ గురుకులాల సొసైటీ అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, బోర్డు సభ్యులు హజ్రత్ మౌలనా హుస్సాముద్దీన్, అఖిల్ జాఫర్ పాషా, ఉమర్ అబిదీన్, ముఫ్తీ మహమూద్ జుబేర్, ఫయాజ్ అహ్మద్, గయాస్ అహ్మద్, మౌలనా బషీర్ ఖాస్మీ, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్

సప్లిమెంటరీ పరీక్షలు

నల్లగొండ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను ఈనెల 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు జిల్లా నుంచి 11376 మంది సాధారణ, 1578 మంది ఒకేషనల్, మొత్తం 12954 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. 22వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ 2, 23న ఉదయం ఇంగ్లీష్ పేపర్ 1, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ 2, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బొటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్, బొటని, పొలిటికల్ సైన్స్ పేపర్ 2 నిర్వహిస్తారు. 25న మ్యాథమెటిక్స్ పేపర్ బి, జువాలజీ పేపర్ 1, హిస్టరీ పేపర్ వన్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2 హిస్టరీ పేపర్ 2, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ 1, ఎకనామిక్స్ పేపర్ 1, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ 2, ఎకనామిక్స్ పేపర్ -2 ఉంటాయని, 27న కెమిస్ట్రీ పేపర్ -3, కామర్స్ పేపర్ 1, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ -2, కామర్స్ పేపర్-2, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్ వన్, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ -2, 29న మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జాగ్రఫీ పేపర్ 1, మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ -2, జాగ్రఫీ పేపర్- 2లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిదంగా ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 6వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారు.

ఉరుములు మెరుపులతో అకాలవర్షం

- పిడుగుపాటుకు మహిళా రైతు మృతి
- ఐదు గేదెలు, రెండు పాడి ఆవులు మృత్యువాత
- ఐకేపీ కేంద్రాల్లో తడిచిన ధాన్యం
- ఆందోళనలో రైతులు చల్లబడిన వాతావరణం



తిరుమలగిరి (సాగర్) మండలం రంగుండ్లతండాలో జలమయమైన లోతట్టు ప్రాంతం

నల్లగొండ, మే 21 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాలో బుధవారం ఉరుములు, మెరుపులతో అకాలవర్షం కురిసింది. జిల్లావ్యాప్తంగా తిరుమలగిరి (సాగర్) మండలంలో అత్యధికంగా 7.65 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నకిరేకల్, నిడమనూరు, పెద్దవూర, కట్టంగూరు, పీఏపల్లి, కేతేపల్లి, నార్కట్‌పల్లి మండలాల్లో 30.8 మిల్లీమీటర్ల నుంచి 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ అకాలవర్షంతో జిల్లా వ్యాప్తంగా స్వల్పంగా నష్టం వాటిల్లింది. మరోవైపు వాతావరణం చల్లబడటంతో జనం ఊపిరిపీల్చుకున్నారు. నల్లగొండ మండలం అప్పాజీపేటలో పిడుగుపాటుకి నిమ్మతోటలో పనిచేస్తున్న మహిళా రైతు భిక్షమమ్మ (46) మృతి చెందారు. దోమలపల్లిలో పిడుగుపాటుకు మూడుగేదెలు మృతి చెందాయి. కట్టంగూరు మండలం కురుమర్తిలో పిడుగుపాటుకి రెండు పాడిగేదెలు మృతి చెందాయి. అనుముల మండలంలో భారీ వర్షానికి ధాన్యం కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. పీఏపల్లి మండలం పెద్దగుమ్మడంలో పిడుగుపడి రెండు పాడి ఆవులు మృతి చెందాయి. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గాలివానకు ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె కూలడంతో కరెంటు సరఫరా నిలిచిపోయింది. జిల్లా వ్యాప్తంగా అకాలవర్షంతో ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద రైతులు అవస్థలు పడ్డారు. ప్రధానంగా ఆరబోసిన ధాన్యం తడవడంతో మళ్లీ ఆరబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, చిత్రంలో గుమ్ముల, శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): దేశానికి రాజీవ్‌గాంధీ ఎన్నో సేవలు చేశారని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వీటీకాలనీలో ని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా రాజీవ్‌గాంధీ ఆశయసాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలి

కేతేపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): వానాకాలం నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని డీఆర్‌డీఏ పీడీ వై.శేఖర్‌రెడ్డి అన్నారు. కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెంలో బుధవారం ఉపాధి పనులు, వననర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. రోజువారీగా వారికి ఎంత మేర కూలీ అందుతుందని అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ.200 నుంచి రూ.250 వరకే కూలీ వస్తుందని తెలిపారు. అనంతరం పీడీ మాట్లాడుతూ ఒక్కో కూలీకి రూ.307 కూలీ అందేలా కొలతలు తీసి పనులు చేయించాలని సిబ్బందికి సూచించారు. నిర్దేశిత కొలతల మేరకు పనులు చేస్తే నిర్ణయించిన కూలీ అందుతుందన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఏపీవో ఎస్.సురేందర్, ఎంపీవో నాగలక్ష్మి, ఈసీ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్దిష్ట కాల పరిమితిలోపు రైతుభరోసా డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు దుక్కులు దున్ని విత్తనా లు చల్లడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతులకు అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రతీ మండల కేంద్రంలో నాణ్యమైన విత్తన విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డి మాండ్ చేశారు. నకిలీ విత్తనాలను మార్కెట్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జగ్జీవన్‌రాం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బైరు సత్తయ్యగౌడ్, టూ టౌన్ అధ్యక్షుడు మిరియాల వెంకటేశం, వన్ టౌన్ అధ్యక్షుడు గడ్డం మహేష్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోలి మధుసూదన్‌రెడ్డి

నేడు హనుమాన్ జయంతి

జయ హనుమాను
జ్ఞానగుణసాగర

హనుమంతుడు కేవలం బలం, భక్తికి చిహ్నం మాత్రమే కాదు. నిస్వార్థ సేవ, వినయం, క్రమశిక్షణ అచంచలమైన విధేయతకు ఆయన ప్రతిరూపం. చిన్నపాటి జ్ఞానానికి గొప్పగా భావించే వారికి హనుమంతుడి సహనశీలత ఎంతో ఆదర్శం. ఎవరినైనా ప్రేమిస్తే, పూజిస్తే ఎలా ఉండాలనేది దానికి దార్శనికుడు ఆంజనేయుడు. నమ్మకానికి ప్రతిరూపుడు, జ్ఞానగుణ సాగరుడు హనుమంతుడు. నేటి పోటీ ప్రపంచంలో ఆధునిక తరం మహాశక్తిమంతుడైన అతడి నుంచి నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి.

(ఆంధ్రజ్యోతి-భూదాన్‌పోచంపల్లి)

నిష్కామ సేవా తత్వం

హనుమంతుడు తన సేవకు ఎప్పుడూ ప్రతిఫలాన్ని ఆశించ లేదు. లక్ష్యానికి నిబద్ధంగా ఉండటం, కర్తవ్యాన్ని పూర్తి చేయడం అనే గుణాలు అతి ముఖ్యమైనవి.

నేటి తరానికి : నేటి కాలంలో సర్వీస్ మైండ్ తగ్గిపోతున్న నేపథ్యంలో, ఆంజనేయుని తత్వం..'కర్మను చేయి.. ఫలాన్ని ఆశించకు' అనే గీతను గుర్తు చేస్తుంది.

అహం వదిలిన శక్తిమంతుడు

హనుమంతుడికి అపారమైన శక్తి ఉన్నా.. అతడు ఎప్పుడూ అహంకారం చూపలేదు. శక్తి ఉన్నా అది ఆయన నియంత్రించడంలో ఉంటడం గొప్పతనం. అది ఆయనలోని గొప్ప గుణం.

నేటి తరానికి : నేటి యువతలో ప్రతిభ ఉంది. కానీ ప్రదర్శించడంలో వినయం, సహనం ఉండాలి.

సమస్యలపై సమయస్ఫూర్తితో స్పందన

లంకలో ప్రవేశం, సీతమ్మను కనుగొనడం, రావణుడి పరిహాసం, సంజీవని తెచ్చే శీఘ్ర నిర్ణయం - హనుమంతుడు ఎప్పుడూ తెలివిగా, ధైర్యంగా స్పందించాడు.

నేటి తరానికి : వేగంగా మారుతున్న కాలంలో, సమస్యలపై చురుకైన ఆలోచన, సంస్కారం, నిర్ణయశక్తి అవసరం. సమయస్ఫూర్తితో ఆంజనేయుడిలాగా వ్యవహరిస్తే శుభప్రదం.



జ్ఞానానికి విలువ ఇచ్చిన యోధుడు

హనుమంతుడు శక్తిమంతుడే కాదు, శాస్త్రజ్ఞుడు కూడా. సంస్కృత వేదాలు, కవిత్వం పట్ల ఆసక్తి కలిగినవాడు.

నేటి తరానికి : విద్యే శాశ్వతమైన ఆయుధం. బాడీ బిల్డింగ్ కన్నా, బ్రెయిన్ బిల్డింగ్ ముఖ్యమని హనుమంతుడు చూపిస్తాడు. ఆయనలా వ్యవహరిస్తే అన్నింటా విజయమే వరిస్తుంది.

'భక్తి' అంటే జీవిత నిబద్ధత

ఆంజనేయుడు భగవంతుడిపై నిస్వార్థమైన ప్రేమతో జీవించాడు. భక్తి ఎక్కువ. రాముడి నామం(రామనామం) లేకపోతే తనకు జీవితమే లేదన్న స్థాయిలో ఉన్నాడు.

నేటి తరానికి : నిజమైన భక్తి అంటే భగవంతుడి పట్ల మాత్రమే కాదు. మన పని, జీవితం, నైతిక విలువలపై అంకిత భావం కలిగి ఉండాలనేది ప్రధానాంశం.

అచంచలమైన నిబద్ధత

దృష్టి మరల్చడం అనేది చాలా సులభం. విశ్వాసంలో ఆయన్ను మించిన భక్తుడు లేడు. రాముడి పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతకు అది నిదర్శనం.

నేటి తరానికి: హనుమంతుడి ద్వారా మనకు విశ్వాసం,అంకితభావం యొక్క శక్తిని బోధిస్తుంది. అది మన కుటుంబం, లక్ష్యాలు లేదా నమ్మకాల పట్లయినా విశ్వసపాత్రంగా ఉండాలి.అది సంబంధాలలో అయినా, స్నేహాలలో అయినా లేదా మన కెరీర్‌లో అయినా నిబద్ధత దైవిక జీవనానికి దారితీస్తుంది.

బయటి శబ్దం కంటే.. అంతర్గత బలం

హనుమంతుడి బలం కేవలం శారీరక బలం కాదు. అది అతడి ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ ఆధ్యాత్మిక అవగాహన నుంచి వచ్చింది. అతను ఎప్పుడూ ప్రపంచం నుంచి ధ్రువీకరణ కోరుకోలేదు. అతడి ధైర్యం, విశ్వాసంతో చేయాల్సినవి చేశాడు.

నేటి తరానికి : అంతర్గత బలాన్ని పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలి. ప్రదర్శనలు, అభిప్రాయాలతో నిండిన ప్రపంచంలో మిమ్మల్ని నిజంగా భిన్నంగా ఉంచేది మనస్తత్వమే.

మనం ఆచరించాల్సింది

ఈ రోజు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కేవలం పువ్వులు, భజనలు మాత్రమే కాకుండా హనుమంతుడు ప్రాతినిధ్యం వహిస్తున్న విలువలను పుణికిపుచ్చుకోవాల్సిన అవసరంఉంది. వాటిలో కొన్ని..

- సంబంధాలలో భక్తి
- అలవాట్లలో క్రమశిక్షణ
- కష్టాల్లో ధైర్యం
- విజయంలో వినయం
- ఆచరణలో ఉద్దేశ్యం



వినయమే భూషణం

అపారమైన శక్తిమంతుడైనప్పటికీ హనుమంతుడు ఎల్లప్పుడూ వినయంగా ఉండేవాడు. అతడు ఎప్పుడూ తనశక్తుల గురించి గొప్పలు చెప్పుకోలేదు. తాను కేవలం రాముడి సేవకుడిగా భావించాడు.

నేటి తరానికి : నేడు అహంకారం మరియు అహంకారాన్ని తరచుగా విశ్వాసంగా తప్పుగా భావించే చోట, నిజమైన గొప్పతనం వినయంలోనే ఉందని హనుమంతుడు మనకు గుర్తు చేస్తున్నాడు. మనం ఎంత సాధించినా అహంకారం లేకుండా వినయంతో స్థిరంగా ఉండాలి.

ఉద్దేశ్యంతో కూడిన నిర్భయమైన చర్య

సముద్రాలను దాటడం నుంచి పర్వతాలను ఎత్తడం వరకు, హనుమంతుడు తన లక్ష్యం విషయానికి వస్తే ఎప్పుడూ వెనకాడలేదు. అతను ప్రతి సవాలును ధైర్యం మరియు ఉద్దేశ్యం యొక్క స్పష్టతతో ఎదుర్కొన్నాడు.

నేటి తరానికి : నేటి యువత తరుచుగా సందేహం అతిగా ఆలోచించడంతో పోరాడుతున్నారు. కానీ, ఆలోచన సరైనది అయినప్పుడు ధైర్యంగా చర్య తీసుకోవాలని హనుమంతుడు మనకు బోధిస్తున్నాడు. హనుమంతుడి సుగుణాలు, ఆయన నిస్వార్థ నాయకత్వం నేటి ప్రపంచానికి రోల్‌మోడల్.

హనుమంతుని లక్షణాలు కేవలం ఆధ్యాత్మిక ఆదర్శాలు మాత్రమే కాదు - అవి ఆధునిక యుగంలో మీ వ్యక్తిగత వృత్తి జీవితాన్ని మార్చగల ఆచరణాత్మక లక్షణాలు.

చర్లపల్లి జైలుకు నేరస్థుడు బాబా

భువనగిరి టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): మారణాయుధాలతో తిరుగుతూ పట్టుబడిన నేరస్తుడు ఎండీ. బాబాను చర్లపల్లి జైలుకు తరలించారు. మంగళవారం భువనగిరిలో వాహన తనిఖీల్లో పట్టుబడ్డాడు. భువనగిరి పోలీసులు బుధవారం కోర్టులో హాజరు పరిచారు. కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ ఖైదీగా చర్లపల్లి జైలుకు తరలించారు. బాబా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.

లాడ్జిల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేష్‌కుమార్

యాదగిరిగుట్ట రూరల్, మే 21,(ఆంధ్రజ్యోతి): లాడ్జి నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఏసీపీ రమేష్‌కుమార్ హెచ్చరించారు. లాడ్జిల నిర్వహణపై యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. లాడ్జి నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, జంటలు వచ్చినప్పుడు వారి ఆధార్‌కార్డులతో పాటుగా పూర్తి సమాచారం రిజిస్టేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. లాడ్జిల్లో హత్యలు, ఆత్మహత్యలు, ఏదైనా సంఘటనలు జరిగితే నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. లాడ్జి నిర్వాహకులు మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో సీఐ. బొడ్డుపల్లి భాస్కర్, ఎస్‌ఐలు, సుధాకర్, అనిల్, రామకృష్ణ పాల్గొన్నారు.

పులిచింతల బ్యాక్‌వాటర్‌లో వ్యక్తి మృతి

మేళ్లచెర్వు, మే 21(ఆంధ్రజ్యోతి): కృష్ణానదిపై ఉన్న పులిచింతల బ్యాక్ వాటర్‌లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. బ్యాక్ వాటర్‌లో పడి 15 రోజుల వ్యవధిలో ముగ్గురు మృతిచెందారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన బానోతు పార్వతీశం(42) కృష్ణానది మధ్యలో ఉన్న పాయలో మేతకు వెళ్లిన గేదెలను తోలుకు వచ్చే క్రమంలో మంగళవారం సాయంత్రం బ్యాంక్ వాటర్‌లో గల్లంతయ్యాడు. స్థానికులు, మత్స్యకారులు పడవల సహాయంతో నదిలో గాలించగా బుధవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించారు. పార్వతీశం భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చింతలపాలెం ఇన్‌చార్జి ఎస్‌ఐ పరమేష్ తెలిపారు. పార్వతీశానికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

పుస్తెలతాడు అపహరణ

చౌటుప్పల్ రూరల్, మే21 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కైతాపురంలో గుర్తుతెలియని వ్యక్తులు వృద్ధురాలి మెడలో నుంచి బంగారు పుస్తెలతాడును అపహరించారు. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కైతాపురం గ్రామానికి చెందిన గోపనబోయిన యశోద(65) బుధవారం మధ్యాహ్నం మల్కాపురంలోని బంధువుల ఇంటికి వెళ్లి గ్రామానికి వచ్చింది. ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా ముగ్గురు యువకులు బైక్‌పై వచ్చి వృద్ధురాలి మెడలో నుంచి తులంన్నర బంగారు పుస్తెలతాడు లాక్కెళ్లారు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలాన్ని ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, సీఐ మన్మధకుమార్ పరిశీలించారు. క్లూస్‌టీంను రప్పించి వివరాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వాహనాలు ఒకదానినొకటి ఢీకొని..



లారీని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

చౌటుప్పల్ రూరల్, మే21(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం శివారులోని జాతీయ రహదారి వరుసగా మూడు ప్రైవేట్ బస్సులు, కంటైనర్ లారీ ఢీకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న రమణ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. దాని వెనకాలే వస్తున్న కంటైనర్ లారీ రమణ ట్రావెల్స్‌ను ఢీకొట్టింది. కంటైనర్ లారీని మోజో ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సుల అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ సంఘటనతో జాతీయ రహదారిపై కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. ఈ ప్రమాదంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ మన్మధకుమార్ తెలిపారు.

పిడుగుపాటుకు 56 మూగజీవాలు మృత్యువాత



సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని మంగళితండాలో మృత్యువాతపడిన మేకలు

భానుపురి, నార్కట్‌పల్లి, కట్టంగూర్, హుజూర్‌నగర్, నల్లగొండ రూరల్, కోదాడ రూరల్, మేళ్లచెర్వు, పెద్దఅడిశర్లపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బుధవారం కురిసిన అకాల వర్షాలకు పిడుగులు పడి 56 మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. అదేవిధంగా నల్లగొండ జిల్లా నల్లగొండ మండలంలోని అప్పాజిపేట గ్రామ పరిధిలోని బంటుగూడెంలో పిడుగుపడి మహిళా రైతు మృతిచెందింది.

» సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన బడుగుల లక్ష్మయ్య తను గొర్రెలను మేత కోసం మంగళితండా రోడ్డు వద్దకు తీసుకెళ్లాడు. అకస్మాత్తుగా పెద్ద శబ్దంతో వంద మీటర్ల దూరంలో పిడుగుపడింది. దీంతో ఆ శబ్దానికి తోడు పిడుగు వేడికి పచ్చిగడ్డి మేస్తున్న 32 జీవాలు అక్కడికక్కడే మృతిచెందాయి. అప్పుడే జీవాల దగ్గరి నుంచి పక్కకు లక్ష్మయ్య వెళ్లడంతో అతనికి ప్రమాదం తప్పింది. అదేవిధంగా కాపుగల్లులోని దొరకుంట రోడ్డులో మరో పిడుగుపడడంతో అక్కడ గొర్రెలకాపరి మల్లేశానికి చెందిన నాలుగు మేకలు మృతిచెందాయి. కూచిపూడి గ్రామంలో శెట్టి గోవిందస్వామి ఇంటిపై పిడుగుపడడంతో ఇంట్లోని టీవీ, ఫ్రిడ్జ్, ఫర్నీచర్, ఇల్లు కూడా దగ్ధమైంది. ఆ సమయంలో గోవిందస్వామి అతని భార్య, కుమారుడు ఇంటి బయట ఉండ డం వల్ల ప్రాణాలతో బయటపడ్డారని కుటుంబ సభ్యులు తెలిపారు.

» సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 8వ వార్డులోని నల్లచెరువుతండాలో పిడుగుపాటుకు పది మేకలు మృత్యువాత పడ్డాయి. నల్లచెరువుతండాకు చెందిన మేడిదల మల్లయ్య తన మేకలను మేపేందుకు నల్లచెరువుతండాకు తొలుకెళ్లాడు. మబ్బులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి మేకలు ఓ చెట్టు కిందికి చేరాయి. అదే సమయంలో చెట్టుపై పిడుగుపడడంతో చెట్ల కింద ఉన్న 10 మేకలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. వీటి విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని మల్లయ్య కన్నీమున్నీరయ్యాడు.

» నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చిన్నతుమ్మలగూడెంలో వ్యవసాయబావుల వద్ద గాలివానతో కురిసిన వర్షానికి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. గ్రామానికి చెందిన బాత్క నర్సింహ పెంచుతున్న గేదె మేత మేస్తూ తెగిపడిన విద్యుత్ తీగలను తగిలి విద్యుదాఘాతంతో మృతిచెందింది. గేదె విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

» నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన రైతు కొమ్మిడి దామోదర్‌రెడ్డి తన రెండు పాడి గేదెలను తన వ్యవసాయ బావి వద్ద కట్టేశారు. అకాల వర్షంతో పాటు సమీపంలో పిడుగు పడటంతో రెండు గేదెలు మృతి చెందాయి. గేదెల విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

» సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణం గోవిందాపురంలోని అంగన్‌వాడీ కార్యకర్త చిలకబత్తిని శాంత ఇంటిపై పిడుగుపడింది. దీంతో టీవీ, విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు ఇన్వర్టర్లు కాలిపోయాయి. ఇంటి గోడలు బీటలు వారాయి. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని శాంత తెలిపింది.

» మేళ్లచెర్వు మండల పరిధిలోని రేవూరులో విద్యుత్ స్తంభాలు కూలి రెండు గేదెలు మృతిచెందాయి.

» నల్లగొండ జిల్లా నల్లగొండ మండలంలోని దోమలపల్లి గ్రామానికి చెందిన అనంతుల స్వామి వ్యవసాయ భూమి వద్ద కట్టేసిన రెండు గేదెలు, ఒక దూడను కట్టేశాడు. ఉరుములు మెరుపులతో కుడిన వర్షానికి పిడుగులు పడి మూడు జీవాలు మృత్యువాత పడ్డాయి. వీటి విలువ సుమారు రూ.2.25లక్షల ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

» నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పెద్దగట్టు గ్రామానికి చెందిన రైతు మేరావత్ శంకర్ ఆవులు పొలంలో మేతకు వెళ్లాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగు పడడంతో రెండు ఆవులు అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

పిడుగుపాటుతో మహిళా రైతు మృతి



భిక్షవమ్మ(ఫైల్)

నల్లగొండ టౌన్: పిడుగుపాటుతో మహిళా రైతు మృతి చెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నల్లగొండ మండలంలోని అప్పాజిపేట గ్రామ పరిధిలోని బంటుగూడెంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన జాల బిక్షవమ్మ (46) వ్యవసాయ బావి వద్ద తోటలో పనిచేస్తుండగా ఆకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంలో ఆమెపై పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతిచెందింది. భిక్షవమ్మకు భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు ఆత్మహత్యాయత్నం

● 15రోజులుగా కొనుగోలు చేయడంలేదని మనస్తాపం ● సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో ఘటన



రైతు వెంకన్నతో మాట్లాడుతున్న ఎస్‌ఐ క్రాంతికుమార్

తుంగతుర్తి, మే 21 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మనస్తాపంతో ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేశారు. బుధవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో ఈ సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన ఉప్పుల వెంకన్న ఆరు ఎకరాల్లో సాగుచేసిన ధాన్యాన్ని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రానికి 15రోజుల క్రితం తీసుకువచ్చాడు. అప్పటినుంచి ధాన్యం కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ధాన్యంపై, తన ఒంటిపై పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే పక్కన ఉన్న రైతులు, హమాలీలు స్పందించి పెట్రోల్ బాటిల్‌ను లాక్కొని రైతుకు సర్దిచెప్పారు. ఈ సందర్భంగా రైతు వెంకన్న మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఇష్టారీతిన హమాలీలు ధాన్యాన్ని కాంటాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు వేయాలని కోరారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ క్రాంతికుమార్ అన్నారం గ్రామానికి చేరుకుని రైతుతో మాట్లాడి తప్పకుండా న్యాయం చేస్తామని, ధాన్యాన్ని మరుసటిరోజే కాంటా వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తామని, రైతులు అధైర్యపడొద్దని ఎస్‌ఐ సూచించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



మోత్కూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలకేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. కొంతకాలంగా అతను భిక్షాటన చేసుకుంటూ మోత్కూరులోనే ఉంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం కొత్త బస్టాండ్ సమీపంలో మృతదేహం కన్పించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆస్పత్రి మార్చ్యూరికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

మొక్కవోని ధైర్యంతో ముందుకు

● నాలుగేళ్ల వయస్సులో అంతుచిక్కని వ్యాధితో సతమతం ● పంక్చర్ షాపుతో బతుకుబండి లాగిస్తున్న సైదులు



నల్లగొండ జిల్లాకేంద్రంలోని దుకాణం వద్ద బైక్‌కు పంక్చర్ వేస్తున్న కుంచం సైదులు



నల్లగొండ రూరల్, మే 21(ఆంధ్రజ్యోతి): విధి వక్రించినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నాడు నల్లగొండ జిల్లా మాంద్ర గ్రామానికి చెందిన కుంచం సైదులు. గ్రామానికి చెందిన కుంచం లింగయ్య, లింగమ్మ దంపతులకు ఐదుగురు సంతానంలో ముగ్గురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు. కూలి చేసుకుంటూ లింగయ్య కుటుంబాన్ని పోషించేవాడు. చిన్న కుమారుడు సైదులుకు నాలుగేళ్ల వయస్సులో ఉన్నప్పుడు అంతుచిక్కని వ్యాధితో శరీరంలోని అవయవాలు చచ్చుబడ్డాయి. కుమారుడిని తండ్రి పలు ఆస్పత్రులకు తీసుకెళ్లి వైద్యం వేయించాడు. కొంత మేరకు కాళ్లు తప్ప, మిగిత అవయవాలు పనిచేశాయి. అంతలోనే సైదులు తండ్రి మృతి చెందాడు. పిల్లల పోషణ భారం తల్లిపై పడింది. ఆమె కూడా అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ పోషణ భారం సైదులుపై పడంతో బంధువుల సహకారంతో మొదట సూర్యాపేటలో పంక్చర్ షాపు ప్రారంభించాడు. అక్కడ పరిస్థితులు అనుకూలించకపోవడంతో అక్కడి నుంచి నల్లగొండ జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో పంక్చర్ దుకాణం ఏర్పాటు చేసుకున్నాడు. అప్పు చేసి గాలి మిషన్‌ను కూడా తెచ్చుకున్నాడు. రోజుకు రూ.200 నుంచి రూ. 300 వరకు ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ప్రస్తుతం తల్లి పోషణ చూసుకుంటున్నాడు. సైదులు అవివాహితుడు.

ఐదుగురికి మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా

మాడ్గులపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): ఆత్మహత్యకు ప్రేరేపించిన ఐదుగురికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామానికి చెందిన కుంచెం లింగయ్య అదే గ్రామానికి చెందిన గంటెకంపు సైదులు వద్ద 2006 సంవత్సరంలో 4.10 ఎకరాల భూమి కొనుగోలు చేశాడు. ఆ భూమిని బాండ్ పేపర్‌పైన కొనుగోలు చేసి అగ్రిమెంట్‌ను తన భార్య కుంచెం సైదమ్మ పేరుపై చేయించాడు. ఆ భూమి రిజిస్ట్రేషన్ చేయలేదు. కొంతకాలం నుంచి గంటెకంపు సైదులు, అతని కొడుకులు గంటెకంపు జానయ్య, జనార్ధన్, జగదీష్, భార్య గంటెకంపు మల్లమ్మలు ఆట్టి భూమిని దున్నుతూ లింగయ్యను ఇబ్బందులు పెట్టేవారు. అడిగిన లింగయ్యపై ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామని బెదిరించేవారు. ఈ క్రమంలో 2017లో వారి మానసిక వేదింపులు భరించలేక లింగయ్య పత్తిచేనులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య కుంచెం సైదమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌ఐ కె. సురేష్‌గౌడ్ కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన మిర్యాలగూడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి గంటెకంపు సైదులు, జానయ్య, జనార్ధన్, జగదీష్, మల్లమ్మపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్‌ఐ కృష్ణయ్య బుధవారం తెలిపారు. ప్రాసిక్యూషన్ తరుపున ఎస్.కృష్ణవేణి వాదనలు వినిపించారు. ఈ కేసులో సాక్ష్యులను సకాలంలో ప్రవేశపెట్టి ప్రాసిక్యూషన్‌కు సహకరించిన కోర్ట్ కానిస్టేబుల్ డి. కిరణ్‌కుమార్‌ను మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు : పల్లా

కొండమల్లేపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి, మండలంలోని చింతకుంట్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన సీపీఐ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో అసమానతలు పెరుగుతున్నాయన్నారు. ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్, పెట్టుబడిదారులు, బడా వ్యాపారస్తుల సంపద 70 శాతం పెరిగిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, కల్లు చరణ్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్, వెంకటయ్య, ఐతరాజు కాశయ్య, మధు, ఇద్దయ్య, మీనమ్మ, బుచ్చయ్య, రాములు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అంజన్న వేడుకకు వేళాయె

▸ నేడు హనుమాన్ జయంతి ▸ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముస్తాబైన ఆలయాలు ▸ ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీలు ▸ పట్టణాల్లో భారీ ర్యాలీలకు సర్వం సిద్ధం

హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాతల సహకారంతో ఆలయాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఉత్సవాల్లో భాగంగాఉదయం సుప్రభాత సేవ, ఆకుపూజ, సింధూరాభిషేకం, పంచామృతాభిషేకాలు మధ్యాహ్నం హనుమత్ గాయత్రీ యజ్ఞం ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే పట్టణాల పుర వీధుల్లో భారీ ర్యాలీలు తీసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

-ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



నల్లగొండ జిల్లాకేంద్రంలో ముస్తాబైన భక్తాంజనేయస్వామి ఆలయం

నల్లగొండ కల్చరల్ : శ్రీవిశ్వావ నామ సంవత్సరం వైశాఖ బహుళ దశమి రోజు శంకర భగవానుడు, అంజనా దేవి గర్భం నుంచి వానర రూపంలో ఆంజనేయస్వామి అవతరించినప్పటి నుంచి హనుమాన్ జయంతి నిర్వహిస్తారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తులసీనగర్‌లో గల భక్తాంజనేయ స్వామి ఆలయం, వీటీ కాలనీలోని పంచ ముఖ హనుమాన్ ఆలయం, పాతబస్తీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంతో పాటు పలు ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల కోసం ప్రత్యేకంగా పూజ ఏర్పాట్లు, ఇతర వసతులు కల్పించారు. పూజారులు అంజనేయస్వామికి ప్రత్యేకంగా రుద్రమాన్య సూక్తహోమాలు, చాలీసా, ప్రబంధ పారాయణాలు, కలశాభిషేకాలు, నవరసాలతో అభిషేకాలు, అష్టోత్తర శతకాభిషేకాలు, సహస్రనామ పూజలు నిర్వహించేందుకు అన్ని సిద్ధం చేశారు.

● నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లిలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దేవస్థానాన్ని దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతీ సంవత్సరం రెండు పర్యాయాలు ఈ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. కొన్ని వందల యేండ్ల నుంచే ఇక్కడ బండరాళ్ల మధ్య ఉన్న హనుమంతుడికి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. కాలక్రమేణా ఆలయ అభివృద్ధికి భక్తులు ఇతోధిక సాయమందించడంతో బండరాళ్ల నుంచి రాజగోపురం, మంటపంతో కూడిన గుడి నిర్మించారు. స్థానికులే కాకుండా హైదరాబాద్ నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఇక్కడకు వచ్చి శాంతిపూజలు జరిపించుకొని వెళ్తుంటారు. ప్రతీ యేటా హనుమాన్ జయంతిని రోజు సాయత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామివారి ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి కాషాయ జెండాలతో భారీగా ఊరేగింపు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత.



చౌటుప్పల్‌లోని పెరుమాళ్ల ఆంజనేయ స్వామి విగ్రహం

భువనగిరిలో 20కి పైగా హనుమాన్ ఆలయాలు

భువనగిరి టౌన్ : భువనగిరి పట్టణంలోని ఖిల్లానగర్, అంజనాద్రి తదితర ఆలయాల్లో సుమారు 20కి పైగా సీతారామచంద్ర సహిత హనుమాన్ ఆలయాలు భక్తులను పరవశింప చేస్తున్నాయి. అన్ని ఆలయాల్లో ప్రతి నిత్యం సంప్రదాయ రీతిలో పూజలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు వేడుకలను ఘనంగా నిర్వహించి శోభాయాత్రలను జరిపేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.

రాచకొండ ప్రభువుల కాలం నాటి విగ్రహాలు

చౌటుప్పల్ టౌన్ : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని రెండు పురాతన హనుమాన్ విగ్రహాలు 14వ శతాబ్దంలో రాచకొండ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని సుమారు 100 ఏళ్ల పాటు పాలించిన రేచర్ల పద్మనాయకుల కాలం నాటివి. రాచకొండ ప్రభువులు వేట, యుద్ధాలు, విహార యాత్రలకు వెళ్లే సమయాల్లో ఇక్కడ పూజలు చేసేవారని ప్రతీతి. 1430లో బహమనిసుల్తాన్లు దండయాత్ర చేసి ఆక్రమించుకున్న సమయంలో ఈ ఆలయాలను ధ్వంసం చేసినట్టు చరిత్ర చెబుతోంది. ఎంతో విశిష్టత గల పాటిమీది ఆంజనేయ స్వామి ఆలయం పట్టణానికి దక్షిణ బాగంలో ఉండగా, పెరుమాళ్ల ఆంజనేయ స్వామి ఆలయం ఉత్తర భాగంలో కొలువైంది. ఈ ఆలయాల వద్ద 50 యేళ్ల క్రితం పురాతన రాతి కట్టడాలు, దేవతామూర్తుల అవశేషాలు కనిపించేవి. కానీ వీటి చుట్టూ ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో పురాతన అవశేషాలు కనుమరుగయ్యాయి. వీటిని బట్టి చూస్తే ఈ ప్రాంతంలో పేరు పొందిన ఒక పట్టణం ఉండి ఉంటుందని చెప్పవచ్చు. పాటి మీది ఆంజనేయస్వామి ఆలయాన్ని విస్తరించేందుకు చేసిన తవ్వకాల్లో అనేక దేవతామూర్తుల విగ్రహాలు, రాతి స్థంభాలు బయట పడ్డాయి. పెరుమాళ్ల ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి శోభ యాత్రకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. శోభయాత్రలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

వెలిమినేడు ఆలయానికి 4 శతాబ్దాల చరిత్ర

చిట్యాలరూరల్ : చిట్యాల మండలం వెలిమినేడు శివారులో జాతీయ రహదారి పక్కన గల ఆంజనేయస్వామి ఆలయానికి దాదాపుగా నాలుగున్నర శతాబ్దాల చరిత్ర ఉన్నది. పూర్వం రాజుల కాలం నాటి నుంచి ఈప్రాంతంలో భక్తులకు ఆంజనేయస్వామి దర్శనమిచ్చేవారని పూర్వీకులు చెప్పినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఆలయం రానురాను శిథిలావస్థకు చేరుతుండడంతో నకిరేకల్ మండలం కడపర్తికి చెందిన కొండకింది పెదవెంకట్‌రెడ్డి, చిట్యాలకు చెందిన రైస్‌మిల్ వ్యాపారవేత్త యిన రాధాకిషన్‌గుప్తసుమారు 60 ఏళ్ల క్రితం ఆలయాన్ని పునఃనిర్మాణం చేయించారు.హైదరాబాద్-విజయవాడ మార్గమధ్యలో స్వామివారిని తప్పనిసరిగా దదర్శించుకుంటారు. ఆలయం వద్ద వెలిమినేడుకు చెందిన పూజారి అందుడైన టేకుల కృష్ణారెడ్డి ఆలయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ఆయన్ను కలవగా పేరు చెబితే వారందరినీ గుర్తుపట్టి ఆశీర్వచనాలు ఇచ్చేవారు. ఆయన కొన్నేళ్ల క్రితం మృతిచెందారు. అంజనేయస్వామికి ని త్యం అభిషేకాలు పూజాకార్యక్రమాలు జరుగుతుంటాయి. ప్రతి ఏటా హనుమాన్ జయంతిన స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాను హోమాలు లక్ష పుష్పార్చనతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు.

వాయు పుత్రుడికి అభిషేకాలు

వలిగొండ : వెంకటపురం గ్రామపంచాయతీ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వాయు పుత్రుడికి 108 కలశాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహిస్తారు. కొందరు భక్తులు స్వామిని స్మరిస్తూ ఉపవాస దీక్షలు చేస్తారు. మత్స్యగిరి కొండపై భక్తులతో నిండిపోతుంది.

ఉడుగు చెట్టుకింద స్వయంభుగా అంజన్న

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట పట్టణం, మండలంలోని మైలారిగూడెం గ్రామ సమీపంలో సుమారు 200 ఏళ్ల క్రితం ఉడుగు చెట్టు కింద స్వయంభూగా వెలిసిన వీరాంజనేయ స్వామిఆలయంలో పూజలకు ఏర్పాట్లు చేశా రు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఉడుగు చెట్టుకింద స్వామి వారు వెలువడం ఇక్కడి ప్రత్యేకత. అదే విధంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆర్ఎస్ఎస్, బజరంగదళ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆయా సంఘా ల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జెండాలతో రాముడి, ఆంజనేయస్వామి, విగ్రహాలను ప్రత్యేక రథాలపై ఏర్పాటు చేసి కొత్తగుండ్లపల్లి నుంచి పట్టణ పురవీధుల గుండా డప్పుచప్పుళ్లు, మేళతాలతో ర్యాలీ నిర్వహిస్తారు.

ఏపీ రాష్ట్రం నుంచి తమలపాకులు

నేరేడుచర్ల : పాత నేరేడుచర్ల ఆంజనేయస్వామి ఆలయంలో పూజకు ఏపీ ప్రాంతం నుంచి తమలపాకులు తెప్పించి సిద్ధం చేశారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయంలో, నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో, పాత నేరేడుచర్ల, కమలానగర్, శివాజీనగర్, మండలంలోని అన్ని గ్రామాల్లో రామాలయం, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయకమిటీలు సన్నద్ధం అయ్యాయి. హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏకశిలపై వీరాంజనేయస్వామి విగ్రహం

పెన్‌పహాడ్ : మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో కాకతీయులు రాజులు అతి పురాతనకాలంలో వీరాంజనేయస్వామి ఆలయం నిర్మించారు. ఏకశిలపై వీరాంజనేయస్వామి విగ్రహం చెక్కారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఆంజనేయస్వామి వరాలు ఇస్తాడని భక్తులకు నమ్మకం. దేవాలయం శిథిలావస్థకు చేరకుండా ఉండేందుకు కొంతమంది భక్తులు దాతల ద్వార నిధులు సేకరించి దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ప్రభుత్వం చొరవ చూపి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రజలు భక్తులు కోరుతున్నారు.




చిట్యాల మండలం వెలిమినేడు శివారులోని ఆంజనేయస్వామి ఆలయం



నేరేడుచర్లలో హనుమాన్ జెండాలు, తోరణాలు కడుతున్న హిందూ ధర్మ పరిరక్షణ సమితి నాయకులు

సూర్యాపేట ఆలయం వెయ్యేళ్ల క్రితం నిర్మాణం

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ప్రాంతంలో ఉన్న భక్తాంజనేయస్వామి ఆలయం వెయ్యి ఏళ్ల క్రితం నిర్మించారు. భక్తుల కోరికలు తీర్చే ఆలయం ప్రసిద్ధి 1984లో దేవాదాయ శాఖ ఆలయంలో విలీనమైన తర్వాత ఇటు భక్తుల, దాతల, రాష్ట్రప్రభుత్వ సహకారంతో ఎంతోగానో అభివృద్ధి చెందింది. 1990 నుచి హనుమాన్ జయంతి ఉత్సవాలు 5రోజుల పాటువైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. 5వరోజు హనుమాన్ జయంతి పురస్కరించుకొని సాయంత్రం హనుమాన్ భారీ ప్రతిమతో ర్యాలీ నిర్వహిస్తారు.



సూర్యాపేటలోని భక్తాంజనేయస్వామి దేవాలయం

మరో అడుగు పెరిగిన మూసీ నీటిమట్టం



జలకళ సంతరించుకున్న మూసీ రిజర్వాయర్

కేతేపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ రిజర్వాయర్ నీటి మట్టం మరో అడుగు పెరిగి 636.10 అడుగులకు చేరింది. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు గత యాసంగి సీజన్‌లో ఆయకట్టులోని భూముల్లో పంట సాగుకు నీటిని అందించి పంటకాలం ముగిసి కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల నిలిపి(గత నెల 6) వేసే నాటికి నీటిమట్టం 622 అడుగులకు పడిపోయింది. ఆ తర్వాత ఎగువ మూసీ పరివాహక ప్రాంతాలు, హైదరాబాద్ నగరంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి ప్రాజెక్టులో చేరుతుంది. 48రోజులుగా ఎగువ నుంచి నిలకడగా, నిరంతరాయంగా వస్తున్న ఇన్‌ఫ్లోతో ప్రాజెక్టు నీటిమట్టం వేసవిలో సైతం ఒక్కో అడుగు పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం 635అడుగులుగా నమోదైన ప్రాజెక్టు నీటిమట్టం బుధవారం సాయంత్రానికి మరో అడుగు మేర పెరిగి 636.10అడుగులుగా నమోదైంది. ఎగువ నుంచి 634క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. వేసవిలోనే ప్రాజెక్టు జలకళ సంతరించుకోవడంతో ఆయకట్టు గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): చేనేత జౌళి శాఖ ఇండియన్ ఇనిస్టుట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణం హైదరాబాద్ నిర్వహిస్తున్న చేనేత, టెక్స్‌టైల్, టెక్నాలజీ డిప్లొమా కోర్సులో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల నుంచి ఆసక్తి గల 10వ తరగతి విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని చేనేతజౌళి శాఖ సహాయ సంచాలకులు ఎస్. ద్వారక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు, బాలికల పాఠశాలలు, కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల జోనల్ అధికారిణి ఎస్. సంధ్యారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగి, అనుభవజ్ఞులై ఆంగ్లంలో ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బాలికల పాఠశాలల్లో బోధించడానికి మహిళా ఉపాధ్యాయులు, అధ్యాపకులు మాత్రమే అర్హులు తెలిపారు.

నెట్‌బాల్ పోటీల్లో సాగర్ విద్యార్థుల ప్రతిభ

నాగార్జునసాగర్, మే 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ నెల 15, 16, 17, 18వ తేదీల్లో జనగాం జిల్లా బతుకమ్మకుంట స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు ప్రతిభ కనబర్చిందని నెట్‌బాల్ అసోషియేషన్ జిల్లా సెక్రటరీ కిరణ్‌కుమార్ తెలిపారు. బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించిందని తెలిపారు. సాగర్ సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కీక పాత్ర పోషించినట్లు తెలిపారు. విద్యార్థులకు సీఐ శ్రీనునాయక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి కర్తయ్య, పీఈటీ కిరణ్‌కుమార్ హెచ్ఎం సిస్టర్ లలిత, సిస్టర్ మతీనా అభినందించారు.



బాలికలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు

యాదగిరిగుట్ట, మే 21 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దివ్య క్షేత్రంలో బుధవారం నిత్య పూజలు వైభవంగా నిర్వహిం చారు. సుప్రభాతంతో స్వామి అమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్టామూర్తులను అభిషేకరించి తులసీదళాలతో సహస్రనార్చనలు నిర్వహించారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అంకార వెండిజోడు సేవలు, సహస్రనార్చనలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ నిత్య పూజలు కొనసాగాయి. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి రుద్రహవనం శైవాగమ పద్దతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 21,79,447 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. కొండపైన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అప్పటి వరకు ఉక్కపోతగా ఉండి ఒక్కసారిగా అకాశంలో మబ్బులు కమ్మి సుమారు 20 నిమిషాల పాటు వర్షం కురిసింది.



ప్రాకార మండపంలో నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి: మట్టపల్లి లక్ష్మీనరసింహుని క్షేత్రంలో స్వామివారి నిత్యకల్యాణాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాసన అనంతరం స్వామివారికి మాంగళ్యధారణ తలంబ్రాలుతో నిత్య కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండనవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, కృష్ణామాచార్యులు, రామాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, సీతరామశాస్త్రీ, శేషగిరిరావు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ, మే 21 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ సెట్విన్ శిక్షణ సంస్థ కో ఆర్డినేటర్ ఎం. సరిత అన్నారు. నలగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో యువతి, యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇచ్చిన మొదటి బ్యాచ్‌కు బుధవారం శిక్షణ కేంద్రంలో పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్, డీటీపీ, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, మొబైల్ రిపేరింగ్, అదేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ టైల్స్ డిజైనింగ్, కుట్టు మిషన్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివిధ ఉపాధి కోర్సులకు సంబంధించి నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో గల ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ, విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని, అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఇస్రో శిక్షణ తరగతులకు తేజ విద్యార్థులు

కోదాడ రూరల్, మే 21 (ఆంధ్రజ్యోతి): ఇస్రో శిక్షణా తరగతులకు సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని కొమరబండ తేజ విద్యాలయం విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులకు రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానం, భూభౌతిక సమాచార వ్యవస్థల మీద వేసవి శిక్షణా తరగతులను ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ కార్యాలయంలో జూన్ 23 నుంచి 27 వరకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఆన్‌లైన్ పరీక్ష ద్వారా తమ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఎసిరెడ్డి శ్రీవల్లి, తూనుగుంట్ల సమజ్ఞ ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించారు.



శిక్షణకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్

వైటీపీఎస్ సీఈగా రమేష్‌బాబు బాధ్యతల స్వీకరణ



వైటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబును సన్మానిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది.

దామరచర్ల, మే 21(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం శివారులోగల యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమ(వైటీపీఎస్) చీఫ్ ఇంజనీర్(సీఈ)గా వి. రమేష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైటీపీఎస్‌లో నీటి సదుపాయం కల్పిస్తామని, వీరప్పగూడెం నుంచి వీర్లపాలెం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కార్మికులకు సరిపడా మందులను ప్లాంట్‌లో అందుబాటులో ఉంచుతానని, రెండవ అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెన్‌కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో పలువురు చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబును సన్మానించారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, విజయేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థిని చదువుకు ఎంపీ చేయూత

నల్లగొండ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): పేదరికంలో ఉండి కూడా చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఓ విద్యార్థినికి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చారు. చిన్నారి చదువులకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నల్లగొండ జిల్లాకేంద్రంలోని రహమత్‌నగర్‌కు చెందిన అష్రాఫ్ పాన్‌షాప్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తన చిన్నకూతురు తనీమ్ అలీమా గొల్లగూడ ప్రభుత్వ హైస్కూల్‌లో చదివించగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గాను 535మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా టీజీఆర్‌జేసీ ఫలితాల్లో కూడా 558 ర్యాంక్ సాధించింది. తనీమ్ అలీమాను ఎంపీ అభినందించారు.



తనీమ్ అలీమా

ప్రత్యేక అధికారిగా పాత్యానాయక్



కనగల్, మే 21 (ఆంధ్రజ్యోతి): మండల ప్రత్యేక అధికారిగా జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎం.పాత్యానాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సంక్షేమ, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, అధికారులు అండాలు, రాములు, గోవర్ధన్, వెంకన్న పాల్గొన్నారు.

చండూరు తహసీల్దార్‌గా కిర్మణాయి



చండూరు, మే 21(ఆంధ్రజ్యోతి): చండూరు తహసీల్దార్‌గా కిర్మణయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన దశరథ యాదాద్రిభువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండి జవాబుదారీగా పనిచేయాలని సూచించారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

● *రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం*

గట్టుప్పల్, మే 21 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు నల్ల చట్టాలను, విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. అనంతరం రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ముసుకు బుచ్చిరెడ్డి, కార్యదర్శి చాపల మారయ్య, సహాయ కార్యదర్శులు అచ్చిన శ్రీనివాస్, పడసబోయిన వెంకటయ్య, ఉపాధ్యక్షులు రాచమల్ల వెంకట్‌రెడ్డి, దోటి గాలయ్య, మరో 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

వైద్యశిబిరానికి అనూహ్య స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

నార్కట్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో కామినేని వైద్య కళాశాల ఆసుపత్రి వైద్యులు బుధవారం నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సుమారు 7 విభాగాలకు చెందిన వైద్య నిపుణులు ఎం.హర్షిత, బాలరాజు, నగేష్, స్వామి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేశారు. ఈసీజీ, బీపీ, షుగర్, థైరాయిడ్, గ్యాస్ట్రిక్, పరీక్షలు చేశారు. చికిత్స అవసరమైన వారికి ఆసుపత్రికి రావాలని సూచించారు. ఈ వైద్యశిబిరానికి సుమారు 250 మంది గ్రామస్తులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, నాయకులు యెల్లెందుల కిట్టు, సూర అశోక్, కిమ్స్ వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, హెచ్‌వోడీ మారుతి శర్మ, పీఆర్‌వో సిబ్బంది శేఖర్, గోపాల్, ఓం ప్రకాష్, పారామెడికల్, నర్సింగ్, ఫార్మా సిబ్బంది, మెడికోలు పాల్గొన్నారు.

నేడు హనుమాన్ జయంతి

చిట్యాలరూరల్, మే 21 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలం వెలిమినేడులోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని విఘ్నేశ్వరుడి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, కలశస్థాపన, స్వామివారికి 108 కలశాలతో మాన్య సూక్త అభిషేకం, పుష్పార్చన. అగ్నిప్రతిష్టాపన, మాన్యసూక్త హోమములు, స్వామివారికి పలు హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

క్రీడలపై ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలి

నకిరేకల్, మే 21, (ఆంధ్రజ్యోతి): క్రీడలపై ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య అన్నారు. నియోజకవర్గ యువ నాయకుడు వేముల విపుల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలను పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంభయ్య మాట్లాడుతూ క్రీడలపై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలని, శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వేమారపు నర్సింహులు, రాఘుమారెడ్డి, రవి, మున్న అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి ఆశయ సాధన కోసం పోరాడాలి

నకిరేకల్, మే 21 (ఆంధ్రజ్యోతి): సీపీఐఎంఎల్ సీనియర్ నాయకుడు, పేద ప్రజల పక్షాన పోరాడిన కొండి రాంరెడ్డి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని తెలంగాణ రైతాంగ వేదిక నాయకుడు గూడూరు జానకిరాంరెడ్డి అన్నారు. కొండి రాంరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం నకిరేకల్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న ఆయన స్థూపానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానకిరాంరెడ్డి మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం, రైతు కూలీలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ మార్కెట్‌లో దళారీ వ్యవస్థ నిర్మూలన కోసం రాంరెడ్డి ఉన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చెరుకు సుధాకర్, కొండి రాంరెడ్డి స్మారక కమిటీ అధ్యక్షుడు రాజలింగం, బయ్యరాజు, ముసుగు శ్రీనివాస్‌రెడ్డి, యోగానందం, యానాల లింగారెడ్డి, కాజా జాన్‌రెడ్డి, శిశుపాల్‌రెడ్డి, యాదగిరి, కాశీరాం, సాదుల నర్సయ్య, బహుజన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కనపల్లి శ్రీరాములు, బొల్లికొండ లింగయ్య, గాజుల శ్రీనివాస్, గద్దపాటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి



రాజీవ్ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, మే 21 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవదాస్, జడల చినమల్లయ్య, బోడ స్వామి, ఏర్పుల పరమేశం, బొబ్బ ల రాంరెడ్డి, మలేబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

'సంపద' రాలే..'ఖర్చు' మిగిలే!

● సంపద వనాల తీరు
● నార్కట్‌పల్లిలో 4 ఎకరాల్లో ఏర్పాటు
● స్థలం చదును చేయడంలో నిర్లక్ష్యం
● ఎండిపోయిన మొక్కలు



ఎల్లారెడ్డిగూడెంలోని సంపద వనం, (ఇన్‌సెట్‌లో) ఎండిపోయిన మొక్కలు

నార్కట్‌పల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చేపట్టిన సంపద వనాల పెంపకం నిరర్థకంగా మారింది. మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన సంపద వనాల్లోని మొక్కలు ఎండిపోయాయి. మొక్కల పెంపకానికి అనువుగాని స్థలాన్ని ఎంపిక చేసుకుని హడావుడిగా వ్యవహరించిన అధికారుల తీరుతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారింది. వనాల పెంపకం ద్వారా 'సంపద' సృష్టించడం అటుంచితే చివరకు 'ఖర్చే' మిగిలింది. నీటి పారుదల శాఖకు చెందిన ఖాళీ స్థలాలు కబ్జా బారిన పడకుండా కాపాడాలనే ఉద్దేశంతో పాటు సంబంధిత గ్రామ పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం సంపద వనాలనే వినూత్న కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. బహుళ ప్రయోజనాలు చేకూరేలా గత ప్రభుత్వం నీటి పారుదల శాఖకు చెందిన ఖాళీ స్థలాల్లో సంపద వనాలను పెంచేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంలోని నీటిపారుదల శాఖకు చెందిన సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో రెండు సంపద వనాలను రెండు దశల్లో ఏర్పాటు చేసింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా రెండింటిలో సుమారు 2 వేల మొక్కలను నాటారు. పండ్లనిచ్చే మొక్కలతో పాటు దీర్ఘకాలం లాభదాయకంగా ఉండేలా అటవీశాఖ ఎంపిక చేసి సరఫరా చేసిన మొక్కలను నాటారు. గుంత తీయడానికి ఒక్కో గుంతకు రూ.23, మొక్కకు రూ.14లు చెల్లించారు. ఈ మొక్కల పెంపకానికి గాను వాచర్ నియమించి మూడేళ్ల పాటు నెలకు సుమారు రూ.9వేల చొప్పున చెల్లించారు. దీంతో పాటు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సంపద వనాల చుట్టూ రూ.లక్షలు వెచ్చించి ఫెన్సింగ్ వేయించారు.

అనువుగా లేని స్థలం

ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినా అధికారుల వైఖరితో ఇక్కడ లక్ష్యం నీరుగారిపోయింది. మొక్కల పెంపకానికి అప్పట్లో ప్రభుత్వం విధించిన లక్ష్యాన్ని చేరుకోవడం కోసం దొరికిన స్థలంలో మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగానే సంపద వనాల కింద మొక్కలను నాటేందుకు నీటి పారుదల శాఖ చూపించిన స్థలం మొక్కలు నాటడానికి ఏ మాత్రం అనువుగా లేదు. బీ.వెల్లెంల ఉదయ సముద్రం రిజర్వాయర్‌కు పానగల్ ఉదయసముద్రం రిజర్వాయర్‌కు నీటిని తరలించేందుకు తవ్విన సొరంగంపై భాగాన్ని మొక్కలు నాటేందుకు కేటాయించారు. అయితే సొరంగం తవ్వకంలో వచ్చిన రాతి చూరను నిల్వ చేసే నిమిత్తం పోశారు. సుమారు 4 నుంచి 5 ఫీట్ల వరకు పేరుకుంది. మొక్కలు నాటేందుకు ఉన్నతాధికారులు విధించిన లక్ష్యం ఒత్తిడితో అనువుగా లేని చోట మొక్కలను బలవంతంగానే నాటారు. కాగా వనంలోని మొక్కల పెంపకం కోసం వాచర్‌కిచ్చే వేతనాల వ్యవధి ఈ మార్చితో పూర్తయింది. ఫలితంగా ఈ సంపద వనాల్లోని మొక్కలు ఎండిపోగా 'సంపద' కు బదులు 'ఖర్చు'ను మీదేసుకున్న తీరుగా మారింది.

స్థల ఎంపికలో నిర్లక్ష్యం



సంపద వనాల్లో పెంచిన మొక్కలు దాదాపు ఎండిపోతున్నాయి. కనీసం పచ్చగా ఉన్న మొక్కలకైనా నీరు అందించి వాటిల్లో కొన్నింటినైనా బతికించాలి. ఐబీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూడాలనే ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినా మొక్కలు నాటేటప్పుడే పెంపకానికి భూమి అనువుగా ఉందా లేదా అని అధికారులు చూసుకోవాల్సి ఉంది.

\- మేడి వెంకట్, ఎల్లారెడ్డిగూడెం గ్రామస్థుడు

మొక్కలను బతికించేందుకు ప్రయత్నిస్తాం



ఎల్లారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన సంపద వనాల భూమి మొక్కలు పెరిగేందుకు అనువుగా లేదు. దీంతో మొక్కల వేర్లకు నీరందక అవి ఎండిపోతున్నాయి. కానీ ఎర్రమట్టితో గుంతలు నింపడంతో కొన్ని మొక్కలు బతికాయి. మళ్లీ అదే ప్రయత్నం చేసి కొన్నింటినైనా బతికించేందుకు ప్రయత్నిస్తాం.

\- ఏపీవో యాదయ్య, నార్కట్‌పల్లి

కురిసింది వాన..

● *మేఘావృతమైన ఆకాశం*
● *ఉరుములు, మెరుపులతో కురిసిన అకాలవర్షం*



కేతేపల్లిలో కురుస్తున్న వర్షం



నల్లగొండ: కనకదుర్గకాలనీలో వర్షపు నీటిలో చిన్నారుల కేరింతలు

కేతేపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మిట్ట మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో భారీ శబ్దాలతో కూడిన ఉరుములు, మెరుపులతో ప్రారంభమైన వర్షం దాదాపు 30నిమిషాల పాటు కురిసింది. ఆ తర్వాత వర్షం నిలిచినా ఆకాశం మేఘావృతమై ఉంది. దీంతో వాతావరణం చల్లబడి వానాకాలాన్ని తలపించింది. నాలుగైదు రోజులుగా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో మండల ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఈ క్రమంలో కురిసిన భారీ అకాల వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు సేదదీరారు. వర్షం ధాటికి భూములు నానిపోయి ఉండటంతో రైతులు వేసవి దుక్కులకు సిద్ధమవుతున్నారు.

కూలిన ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె

● *విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తప్పిన ప్రమాదం*



కూలిన ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె

నార్కట్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పట్టణంలో బుధవారం వీచిన భారీ ఈదురు గాలులకు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది. నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం పరిసర వార్డుల్లోని విద్యుత్ వినియోగదారులకు ఓవర్ లోడ్, లోవోల్టేజీ సమస్య లే కుండా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ లో ట్రాన్స్‌కో అధికారులు 100 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. నార్కట్‌పల్లి పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టే రోడ్డు విస్తరణ లో డ్రైనేజీ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ గుంతలను తవ్వాడు. డ్రైనేజీ కోసం తవ్విన గుంత వద్ద డ్రైనేజీ నిర్మాణం చేయకపోవడంతో మురికి నీరంతా ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న దిమ్మె కింది చేరుతుంది. దీంతో భూమి మెత్తబడి దిమ్మెకు పట్టులేకుండా పోయింది. భారీ ఈదురుగాలులకు ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె కూలింది. వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎలాంటి ప్రమాదం, నష్టం జరగలేదు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్న లోడును మరో ట్రాన్స్‌ఫార్మర్‌కు బదిలీ చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా వేశామని ట్రాన్స్‌కో ఏఈ కే.చంద్రశేఖర్‌రావు తెలిపారు.



నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు

బీజేపీ నాయకుల అరెస్టు

నాంపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం హేయమని బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింహ అన్నారు. వాక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ వస్తున్న నేపథ్యంలో పోలీసులు తమను అరెస్టు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా నాయకుడు చిరుమామిళ్ల గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి పొలగోని శ్రీకాంత్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పంగ ఈశ్వర్, పొలగోని నాగరాజు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మోహన్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రె పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డు ఎస్టీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నకిరేకంటి అశోక్, రాయి నగేష్, పెద్ది శివ, గోలి సైదులు, నకిరేకంటి సాగర్, నర్సింగ్ రవి ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, 3వ వార్డు ఇన్‌చార్జి గాలి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ శేషమ్మగూడెం అధ్యక్షుడు లింగయ్య, అక్బర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యం

మర్రిగూడ, మే 21 (ఆంధ్రజ్యోతి): అర్హులం దరికీ పథకాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. నిరుద్యోగ యువకులు అందరికి రాజీవ్ యువ వికాస పథకం వర్తించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వచ్చే నెల 6వ తేదీన మండల కేంద్రంలో నిర్వహించే మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సహాయ కార్యదర్శి బూడిద సురేష్, రైతు సంఘం నాయకులు బుర్ర శేఖర్, ఎరుకలి నిరంజన్‌రెడ్డి, కొండ్రెడ్డి గిరి, జక్కలి అంజయ్య పాల్గొన్నారు.

'పత్తి విత్తనాలు దళారుల వద్ద కొనవద్దు'

కేతేపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్ ప్రారంభమవుతుండటంతో గ్రామాల్లోకి వచ్చే దళారులను నమ్మి వారి వద్ద పత్తి విత్తనాలు కొని మోసపోవద్దని కేతేపల్లి ఏవో బి.పురుషోత్తం రైతులకు సూచించారు. మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో బుధవారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సాగు సిద్ధమవుతున్న రైతులు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్దే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో డీలర్లను అడిగి రశీదులు తీసుకుని జాగ్రత్త చేసుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు చేసే రైతులు ఒకే రకమైన విత్తనాలు కాకుండా వేర్వేరు కంపెనీల విత్తనాలతో పంట సాగు చేయడం శ్రేయస్కరమని సూచించారు. ఎవరైనా డీలర్లు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు విత్తనాలు అమ్మితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదగాని యాదయ్య ఆశయాలు సాధిస్తాం



యాదయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సత్యం

గట్టుప్పల్, మే 21 (ఆంధ్రజ్యోతి): సీపీఐ నాయకుడు పెదగాని యాదయ్య ఆశయాలను సాధిస్తామని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఇటీవల గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు పెదగాని యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. యాదయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. యాదయ్య సేవలు మరవలేనివని, ఆయన తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో యాదయ్య సతీమణి, మాజీ ఎంపీటీసీ పెదగాని శంకరమ్మ, రామకృష్ణ, బీమగాని రణదీవే, సీపీఐ మండల కార్యదర్శి బీమనల్లి రమేష్, నాయకులు రాపోలు సత్తయ్య, కారింగి శ్రీను, రావుల లక్ష్మయ్య, కందాల ముత్యాలు, మొద్దు రాములు, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.10వేలు ఆర్థికసాయం

నకిరేకల్, మే 21 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ మండలం చందంపల్లి ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి సినీ నిర్మాత, మాజీ సైనిక అధికారి బెల్లి జనార్ధన్‌యాదవ్ రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏంఈవో మేక నాగయ్య, హెచ్‌ఎం కనుకుంట్ల నవీన్‌రెడ్డి, విశ్రాంత సైనిక అధికారి సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు ఆదిత్య పాల్గొన్నారు.

పథకం ఆదర్శం.. పనులు ఆలస్యం

(5వ పేజీ తరువాయి)

వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గంలో 261 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 31 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కొండమల్లేపల్లి, చింతకుంట్ల, దేవరకొండ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలతోపాటు మరికొన్ని ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరవడ్డాయి. కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయి. కొండమల్లేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోనే రికార్డుస్థాయిలో 1,100 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపడా లేవు. దేవరకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 'మన ఊరు, మనబడి' పథకంలో భాగంగా రూ.50లక్షలతో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు. అదనపు తరగతి గదులు నిర్మాణం మధ్యలోనే నిలిపివేశారు. నిధుల కొరత కారణంగా కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపడా లేవు. దీంతో పాటు తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

చౌటుప్పల్: మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరవడ్డాయి. నాంపల్లి మండలంలో మొత్తం 38పాఠశాలలు ఉన్నాయి. ఉన్నత పాఠశాలలు మూడు, ప్రాథమిక పాఠశాలలు 29, ప్రాథమికోన్నత పాఠశాలలు నాలుగు ఉన్నాయి. స్వాముల వారి లింగోటం ప్రాథమిక పాఠశాలలో ఒకే తరగతి గది ఉంది. అందులో 60 మంది విద్యార్థులు చదువుతున్నారు. 'మన ఊరు, మన బడి' కింద పాఠశాలకు భవనం మంజూరైనా బిల్లులు రాక పనులు మధ్యలోనే నిలిచాయి. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 300 పైచిలుకు మంది విద్యార్థులకు కేవలం రెండు మూత్రశాలలు మాత్రమే ఉన్నాయి. దామెర గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేక మందుబాబులకు అడ్డాగా మారింది. చండూరులో మొత్తం 28 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 17 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, ఆరు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. చండూరు, చామలపల్లి ఉన్నత పాఠశాలలో వంట గదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరుబయటే కట్టెల పొయ్యి మీద విద్యార్థులకు వంట చేస్తున్నారు. అదేవిధంగా మరికొన్ని ప్రాథమిక పాఠశాలలో కూడా వంట గదుల సమస్య ఉంది.

● మర్రిగూడెం మండలంలో మొత్తం 30 పాఠశాలలు ఉన్నాయి. అందులో ప్రాథమిక 18, ప్రాథమికోన్నత ఐదు, ఉన్నత పాఠశాలలు ఏడు ఉన్నాయి. మర్రిగూడ, కొట్టాల, మేటి చందాపురం, సరంపేట, తూర్పుతండ, మోడల్ స్కూల్‌లో వంట గదులు లేవు. చెట్ల కిందనే వంట చేయాల్సి వస్తోంది. వర్షాలు పడ్డ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మోడల్ స్కూల్‌కు కృష్ణాజలాలు రావడం లేదు. తాగునీటిని విద్యార్థులు ఇంటి నుంచే తీసుకెళ్తున్నారు.

● సంస్థాన్ నారాయణపురం మండలంలో మొత్తం 47 పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక 38, ప్రాథమికోన్నత మూడు, ఉన్నత పాఠశాలలు ఆరు ఉన్నాయి. పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 150కి పైగా ఉంది. సరిపడా తరగతి గదులు లేవు. అదనపు తరగతి గదుల నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. లింగవారిగూడెం, మర్రిగూడెం ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థకు చేరాయి. వీటికి మరమ్మతులు చేయాల్సి ఉంది.




నార్కట్‌పల్లి జడ్పీ హైస్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న డైనింగ్ హాల్

● చౌటుప్పల్ మండలంలో మొత్తం 36 పాఠశాలలు ఉన్నాయి. అందులో ఉన్నత పాఠశాలలు 16 ఉన్నాయి. మౌలిక వసతుల సమస్య పెద్దగా లేదు.


● మునుగోడు మండలంలో మొత్తం 41 పాఠశాలలు ఉన్నాయి. అందులో ఆరు ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. మునుగోడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ నిర్మించినా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేదు. దీంతో భోజనం చెట్ల కిందనే చేస్తున్నారు. ఊకొండి ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేదు. కిష్టాపురంలోని ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మాణం అసంపూర్తిగా ఉంది.

● గట్టుప్పల్ మండలంలో మొత్తం 11 పాఠశాలలు ఉన్నాయి. నాలుగు ఉన్నత, ఆరు ప్రాథమికోన్నత, ఒక ప్రాథమిక పాఠశాల ఉంది. వెల్మకన్నె, నామాపురం ఉన్నత పాఠశాలల్లో మూత్రశాలలు లేవు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గట్టుప్పల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేవు. మరో పక్షం రోజుల్లో పాఠశాలలు ప్రారంభమవుతున్న తరుణంలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



మరో అడుగు పెరిగిన
మూసీ ప్రాజెక్ట్ నీటిమట్టం

జిల్లాలో రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్ట్ నీటిమట్టం బుధవారం సాయంత్రానికి మరో అడుగు పెరిగి 636.10 అడుగులకు చేరింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 645అడుగులు(4.46టీఎంసీలు) కాగా, ఎగువ నుంచి 634క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. 7



జయ హనుమాను..
జ్ఞానగుణసాగర

- సంబంధాల్లో భక్తి
- అలవాట్లలో క్రమశిక్షణ
- కష్టాల్లో ధైర్యం
- విజయంలో వినయం
- ఆచరణలో ఉద్దేశ్యం
- హనుమాన్ మనకందించే విలువలు
- నేడు హనుమాన్ జయంతి

శ్రీరాముడి పరమ భక్తుడు హనుమంతుడు దేహబలంలోనే కాదు జ్ఞానగుణసాగరుడు సైతం. నిస్వార్థ సేవ, వినయం, క్రమశిక్షణ, అచంచల విధేయతకు ప్రతిరూపం. నేటి పోటీ ప్రపంచంలో ఆధునిక తరం మహాశక్తిమంతుడైన ఆయన నుంచి నేర్చుకోవాల్సినవి చాలానే ఉన్నాయి.

6 ● భూదాన్‌పోచంపల్లి

పథకం ఆదర్శం
పనులు ఆలస్యం



మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనం పనులు

- 'అమ్మ ఆదర్శ పాఠశాల' పనుల తీరిది
- కొన్ని చోట్ల వేగంగా.. మరికొన్ని చోట్ల అసంపూర్ణంగా నిర్వహణ

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం 'అమ్మ ఆదర్శ పాఠశాల' కమిటీలను ఏర్పాటుచేసింది. ఈ కమిటీల్లో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇచ్చి పనులు అప్పగించింది. అయితే గత విద్యాసంవత్సరంలో ప్రారంభించిన ఈ పనులు నేటికీ పూర్తికాలేదు. కొన్ని చోట్ల వేగంగా పనులు నిర్వహించగా, మరికొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా నిలిచాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తిచేస్తే పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరుతాయి.

నార్కట్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల (ఏఏపీఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు కొన్ని చోట్ల పూర్తికాగా, మరికొన్ని చోట్ల అసంపూర్తిగా మిగిలాయి. చేసిన పనులకు బిల్లులు త్వరగా రావనే కారణంతోనే పనుల పూర్తిలో జాప్యం చేస్తున్నట్టు తెలుస్తోంది. నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 61 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పథకానికి 56 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గుర్తించగా, విద్యార్థుల సంఖ్య 10 మంది దాటిన వాటిని మాత్రమే ఎంపిక చేశారు. పాఠశాలల 'అమ్మ ఆదర్శ కమిటీ' చైర్మన్ల ఆధ్వర్యంలో, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో ఈ పథకాన్ని అమలు చేశారు. ఉపాధ్యాయులకు బోధనాపరంగా, విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా పనులు చేపట్టారు. బాల, బాలికలకు వేర్వేరుగా టాయ్‌లెట్ బ్లాక్‌లు, కిచెన్ షెడ్లు నిర్మించడం, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం, పెచ్చులూడే గదులకు మరమ్మతులు చేయించడం, మంచినీటి సరఫరా వనరులను మెరుగుపర్చే వంటి పనులను చేయాల్సి ఉంది. అందులో భాగంగా నకిరేకల్ నియోజకవర్గంలోని 56 పాఠశాలల్లో పనులను గుర్తించి సుమారు రూ.3కోట్ల అంచనాతో ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించారు. వీటిలో నార్కట్‌పల్లి మండలానికి రూ.96.25లక్షలు, చిట్యాల మండలానికి రూ.47.45లక్షలు, రామన్నపేట మండలానికి రూ.52.0లక్షలు, కట్టంగూర్ మండలానికి రూ.37లక్షలు, నకిరేకల్ మండలానికి రూ.46.50లక్షలు, కేతేపల్లి మండలానికి రూ.30లక్షలు పైగా అంచనాలు రూపొందించారు. కట్టంగూర్, చిట్యాల మండలాల్లో పనులు దాదాపు పూర్తికావస్తుండగా, మిగతా మండలాల్లోని పాఠశాలలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి కేటాయించిన నిధుల్లో కనీసం 50శాతం కూడా ఖర్చుచేయనట్టు తెలుస్తోంది. నార్కట్‌పల్లి మండలంలో 11 జడ్పీహెచ్‌ఎస్‌లకు సుమారు రూ.96.25లక్షలతో పనులకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు అంచనా రూపొందించారు. వీటిలో ఒక్క టీ.వెల్లెంల జడ్పీహెచ్‌ఎస్‌కు కలెక్టర్‌గా నారాయణరెడ్డి ఉన్నపుడు ప్రత్యేకించి రూ.20.25లక్షలు కేటాయించగా, పనులు దాదాపు పూర్తికావొచ్చాయి. మిగతా 10 పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా నిలిచాయి. చేసిన పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కాకపోతుండటంతో మిగతా పనులను పూర్తిచేసే విషయంలో అమ్మ ఆదర్శ కమిటీల బాధ్యులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని సమాచారం.

మిర్యాలగూడ, దేవరకొండ: మిర్యాలగూడ మండల పరిధిలో 99 ప్రభుత్వ పాఠశాలలు, తొమ్మిది ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. ఎనిమిది ఉన్నత పాఠశాలలు ఉండగా, పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్, బకల్వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉంది. ఇక్కడ మౌలిక వసతులు కొరవడ్డాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాళ్లగడ్డ, షాబునగర్ పాఠశాలలు లోతట్టు ప్రాంతంలో ఉండటంతో చిన్న చిన్న వర్షాలకు సైతం పాఠశాల ఆవరణలోకి వరద చేరి తరగదులకు రాకపోకలు తీవ్ర అసౌకర్యంగా మారుతోంది. తాళ్లగడ్డ ప్రాథమికోన్నత పాఠశాల, వాసవీ క్లబ్, ఎన్ఎస్పీ క్యాంప్ పాఠశాలలను ఎన్నారై వనమాల దుర్గాప్రసాద్ దత్తత తీసుకున్నప్పటికీ ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడటంతో ఇవి అభివృద్ధికి నోచుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. 'మన ఊరు-మనబడి' కింద పలు పాఠశాలల్లో చేపట్టిన అదనపుగదులు, మూత్రశాలలు, మరమ్మతుల పనులు అసంపూర్తిగా నిలిచాయి. పట్టణంలోని గాంధీపార్క్ పాఠశాల, ఎన్ఎస్పీ క్యాంపు, తడకమళ్ల, జప్తివీర్పగూడెం గ్రామాల్లోని పాఠశాల గదుల నిర్మా ణ పనులు నిలిచాయి. వేములపలి మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఓ తరగతి గది పైక ప్పు రేకులు పగిలాయి. మాడ్గులపల్లి మండలంలోని బొమ్మకల్, మాడ్గులపల్లి, ఇందుగుల పాఠశాలలో ఒకే తరగతిగది ఉండటంతో ఇక్క డ ఐదు తరగతుల విద్యార్థులు ఒక్కచోటే చదువుకోవడం ఇబ్బందిగా మారింది. పలు పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇంటి నుంచే బాటిళ్లలో నీరు తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దామరచర్ల మండలంలోని రాజగట్టు ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. పలు పాఠశాలల్లో మూత్రశాలలు కొరవడ్డాయి. పాఠశాలలు తెరిచేలోగా మౌలిక

మిగతా 8వ పేజీలో...

'ఇందిరమ్మ' ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- జిల్లాలో సుడిగాలి పర్యటన

కనగల్, మే 21 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. కనగల్ మండలంలోని తేలకంటిగూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం లోపు ఇళ్ల నిర్మాణం పనులు పూర్తి చేసి లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామానికి 107 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. 71 ఇళ్లకు గ్రౌండ్ అయినట్లు, 48 బేస్‌మెంట్ స్థాయి, 2 ఇళ్లు రూఫ్ దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కలెక్టర్‌తో మాట్లాడారు. ఏళ్ల తరబడిగా గుడిసెల్లో నివసిస్తున్న మాకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయటమే కాక నిర్మాణ పనులను త్వరితగతిన చేయిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సొంతింటి కల సాకారం కాబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, ఏఈ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు, బాగరాజు సైదులు, సురేష్, మదు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల తనిఖీ

పెద్దవూర: పెద్దవూర మండలంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి మండలంలోని చలకుర్తిలో గల ప్రభుత్వ భూమి (ఎన్ఎస్పీ)ని ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతివనాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్‌ను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో సుధీర్‌కుమార్, తహసీల్దార్ జె.శ్రీనివాస్‌రావు, ఎంఈవో రాము, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



కనగల్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠి

సాగర్‌లో పాత బీఈడీ కళాశాల పరిశీలన

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ఫైలాన్‌కాలనీలోని పాత బీఈడీ కళాశాల భవనాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రాజశేఖర్ పరిశీలించారు. హిల్‌కాలనీలో బీసీ గురుకుల పాఠశాల ఆవరణలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తుండటంతో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండటంతో వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలను ఫైలాన్ కాలనీలో ఖాళీగా ఉన్న పాత బీఈడి కళాశాలలోకి మార్చాలని పలుమార్లు ప్రిన్సిపాల్స్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆమె బీఈడీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. అలాగే బీసీ గురుకుల పాఠశాల, వసతి గృహా లు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండటంతో విద్యార్థులు భోజనం చేయడానికి రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వసతిగృహం నుంచి పాఠశాలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆమె పరిశీలించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. ఆమె వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో నిర్వహించిన సభలో ప్రసంగిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ

దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు
కుట్రపన్నుతోన్న బీజేపీ

- హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ

నల్లగొండ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తోందని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బుధవారం రాత్రి నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ముస్లిం లా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చైర్మన్ ఖలీద్ సైఫుల్లా రహమానీతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు చట్టాన్ని వెనక్కి తీసుకునేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. పూలగుత్తిలాంటి దేశంలో ముస్లింలు అంటూ అందులో ఒక పువ్వును తీస్తే అది విచ్ఛిన్నం అవుతుందన్నారు. రాజ్యాంగంలోని కొన్ని ఆర్టికల్స్‌ను ఉపయోగించుకుని ముస్లింల హక్కుల కాలరాస్తే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని వ్యతిరేఖంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళనకు సిద్ధం కావాలన్నారు. అందులో భాగంగా ఈ నెల 25వ తేదీన జరిగే మానవహారంలో, జూన్ 1న ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఘాట్ వద్ద జరిగే ధర్నాలు చేయాలని బోర్డు నిర్ణయించినందున వీటిని విజయవంతం చేయాలన్నారు. ఈ సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ప్రసంగించారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ గురుకులాల సొసైటీ ఆధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, బోర్డు సభ్యులు హజ్రత్ మౌలనా హుస్సాముద్దీన్, అఖిల్ జాఫర్ పాషా, ఉమర్ అబిదీన్, ముఫ్తీ మహమూద్ జుబేర్, ఫయాజ్ అహ్మద్, గయాస్ అహ్మద్, మౌలనా బషీర్ ఖాస్మీ, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్
సప్లిమెంటరీ పరీక్షలు

నల్లగొండ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను ఈనెల 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు జిల్లా నుంచి 11376 మంది సాధారణ, 1578 మంది ఒకేషనల్, మొత్తం 12954 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. 22వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ 2, 23న ఉదయం ఇంగ్లీష్ పేపర్ 1, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ 2, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బొటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బొటని, పొలిటికల్ సైన్స్ పేపర్ 2 నిర్వహిస్తారు. 25న మ్యాథమెటిక్స్ పేపర్ బి, జువాలజీ పేపర్ 1, హిస్టరీ పేపర్ వన్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2 హిస్టరీ పేపర్ 2, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ 1, ఎకనామిక్స్ పేపర్ 1, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ 2, ఎకనామిక్స్ పేపర్ -2 ఉంటాయని, 27న కెమిస్ట్రీ పేపర్ -3, కామర్స్ పేపర్ 1, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ -2, కామర్స్ పేపర్-2, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్ వన్, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ -2, 29న మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జాగ్రఫీ పేపర్ 1, మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ -2, జాగ్రఫీ పేపర్- 2లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిదంగా ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 6వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారు.

ఉరుములు మెరుపులతో అకాలవర్షం

- పిడుగుపాటుకు మహిళా రైతు మృతి
- ఐదు గేదెలు, రెండు పాడి ఆవులు మృత్యువాత
- ఐకేపీ కేంద్రాల్లో తడిచిన ధాన్యం
- ఆందోళనలో రైతులు చల్లబడిన వాతావరణం



తిరుమలగిరి (సాగర్) మండలం రంగుండ్లతండాలో జలమయమైన లోతట్టు ప్రాంతం

నల్లగొండ, మే 21 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాలో బుధవారం ఉరుములు, మెరుపులతో అకాలవర్షం కురిసింది. జిల్లావ్యాప్తంగా తిరుమలగిరి (సాగర్) మండలంలో అత్యధికంగా 7.65 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నకిరేకల్, నిడమనూరు, పెద్దవూర, కట్టంగూరు, పీఏపల్లి, కేతేపల్లి, నార్కట్‌పల్లి మండలాల్లో 30.8 మిల్లీమీటర్ల నుంచి 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ అకాలవర్షంతో జిల్లా వ్యాప్తంగా స్వల్పంగా నష్టం వాటిల్లింది. మరోవైపు వాతావరణం చల్లబడటంతో జనం ఊపిరిపీల్చుకున్నారు. నల్లగొండ మండలం అప్పాజీపేటలో పిడుగుపాటుకి నిమ్మతోటలో పనిచేస్తున్న మహిళా రైతు భిక్షమమ్మ (46) మృతి చెందారు. దోమలపల్లిలో పిడుగుపాటుకు మూడుగేదెలు మృతి చెందాయి. కట్టంగూరు మండలం కురుమర్తిలో పిడుగుపాటుకి రెండు పాడిగేదెలు మృతి చెందాయి. అనుముల మండలంలో భారీ వర్షానికి ధాన్యం కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. పీఏపల్లి మండలం పెద్దగుమ్మడంలో పిడుగుపడి రెండు పాడి ఆవులు మృతి చెందాయి. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గాలివానకు ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె కూలడంతో కరెంటు సరఫరా నిలిచిపోయింది. జిల్లా వ్యాప్తంగా అకాలవర్షంతో ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద రైతులు అవస్థలు పడ్డారు. ప్రధానంగా ఆరబోసిన ధాన్యం తడవడంతో మళ్లీ ఆరబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాజీవ్‌గాంధీ
ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, చిత్రంలో గుమ్మల, శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): దేశానికి రాజీవ్‌గాంధీ ఎన్నో సేవలు చేశారని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వీటీకాలనీలో ని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా రాజీవ్ గాంధీ ఆశయసాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బురి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలి

కేతేపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): వానాకాలం నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని డీఆర్‌డీఏ పీడీ వై.శేఖర్‌రెడ్డి అన్నారు. కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెంలో బుధవారం ఉపాధి పనులు, వననర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. రోజువారీగా వారికి ఎంత మేర కూలీ అందుతుందని అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ.200 నుంచి రూ.250 వరకే కూలీ వస్తుందని తెలిపారు. అనంతరం పీడీ మాట్లాడుతూ ఒక్కో కూలీకి రూ.307 కూలీ అందేలా కొలతలు తీసి పనులు చేయించాలని సిబ్బందికి సూచించారు. నిర్దేశిత కొలతల మేరకు పనులు చేస్తే నిర్ణయించిన కూలీ అందుతుందన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఏపీవో ఎస్.సురేందర్, ఎంపీవో నాగలక్ష్మి, ఈసీ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్దిష్ట కాల పరిమితిలోపు రైతుభరోసా డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు దుక్కులు దున్ని విత్తనా లు చల్లడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతులకు అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రతీ మండల కేంద్రంలో నాణ్యమైన విత్తన విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డి మాండ్ చేశారు. నకిలీ విత్తనాలను మార్కెట్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జగ్జీవన్‌రాం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బైరు సత్తయ్యగౌడ్, టూ టౌన్ అధ్యక్షుడు మిరియాల వెంకటేశం, వన్ టౌన్ అధ్యక్షుడు గడ్డం మహేష్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోలి మధుసూదన్‌రెడ్డి

విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

మిర్యాలగూడ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘ జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్‌గౌడ్ కోరారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రైవేటు సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని, ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. సమావేశంలో ఎర్రబెల్లి దుర్గయ్య, శంకరాచారి, సురేష్, శరత్ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బుధవారం బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టసభల్లో అగ్రవర్ణాల ఆధిపత్యంతో బీసీలు నష్టపోతున్నారన్నారు. సమావేశంలోనాయకులు చేగొండి మురళీయాదవ్, జయరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

2.32 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

● డానియేలు, ఎంపీడీవో, దేవరకొండ



ఇంటర్వ్యూ Interview

త్వరలో నిర్వహించనున్న వన మహోత్సవంలో దేవరకొండ మండలంలోని 39 గ్రామపంచాయతీ పరిధిలో 2,32,100మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు దేవరకొండ ఎంపీడీవో డానియేల్ తెలిపారు. బుధవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వివరాలు వెల్లడించారు.

(ఆంధ్రజ్యోతి -దేవరకొండ)

ఆంధ్రజ్యోతి: మండలంలో వన మహోత్సవంలో ఎన్ని లక్షల మొక్కలునాటేందుకు ప్రణాళికలు రూపొందించారు.

ఎంపీడీవో: దేవరకొండ మండలంలోని 39 గ్రామపంచాయతీల్లో నర్సరీని ఏర్పాటు చేశాం. 2,32,100 వివిధ రకాల మొక్కలను పెంచుతున్నాం. నర్సరీల్లో మొక్కలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు, తాము పర్యవేక్షిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలానికి ఎన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి?

ఎంపీడీవో: దేవరకొండ మండలంలో 515 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. దరఖాస్తులు చేసుకొని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. మండలంలోని మైనంపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టును తీసుకున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో పారిశుధ్య సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎంపీడీవో: మండలంలోని గ్రామాల్లో పారిశుధ్య సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉండి పారిశుధ్య నివారణ చర్యలు చేపడుతున్నారు.

ఆంధ్రజ్యోతి: గ్రామాలకు సరిపడా భగీరథ నీరు అందుతున్నా యా?

ఎంపీడీవో: మండలంలోని అన్ని గ్రామాలకు సరిపడా మిషన్‌భగీరథ నీరు సరఫరా చేస్తున్నాం. మిషన్‌భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఏ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని గ్రామాలకు బోర్లువేసి నీటిని సరఫరా చేస్తున్నాం.

మండలం సరే.. కార్యాలయాలు ఏవీ..?

▸▸ గుడిపల్లి మండలంలో ఏర్పాటు కానీ ఈజీఎస్, పోలీస్‌స్టేషన్, పీఏసీఎస్ ▸▸ ఇబ్బందులు పడుతున్న ప్రజలు

(ఆంధ్రజ్యోతి-గుడిపల్లి)

పరిపాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా 2023, అక్టోబరులో పెద్దఅడిశర్లపల్లి మండలంలోని 11 గ్రామ పంచాయతీలతో గుడిపల్లి మండలాన్ని ఏర్పాటు చేసింది. అయితే మండలాన్ని ఏర్పాటు చేసి ఏడాదిన్నర గడుస్తున్నా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పోలీస్‌స్టేషన్, ఈజీఎస్, పీఏసీఎస్ కార్యాలయాలు ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. అంతేకాకుండా ఉన్నా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు అరకొర వసతుల నడుమ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి.

గుడిపల్లి మండల ఎంపీడీవో కార్యాలయం ఏర్పడినా ఈజీఎస్ కార్యాలయం లేకపోవడంతో ఉపాధి హామీ కూలీలు అవస్థలు పడుతున్నారు. గుడిపల్లి మండల కూలీలు జాబ్‌కార్డు దరఖాస్తు కోసం ఎంపీడీవో కార్యాలయం వెళ్తే ఇక్కడ ఈజీఎస్ (ఉపాధి హామీ) కార్యాలయం లేదని పాత మండలం పీఏపల్లికి వెళ్లాలని సూచిస్తున్నారు.



దీంతో 11 గ్రామ పంచాయతీల ఉపాధి హామీ కూలీలు పనులు మానుకొని పీఏపల్లి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్తే మీ మండలంలోనే ఎంపీడీవో కార్యాలయం, గ్రామ సెక్రటరీలు ఉన్నారని అక్కడికే వెళ్లాలని చెప్పుతున్నారని కూలీలు వాపోతున్నారు. ఉపాధి హామీ పనులు చేసి న కూలీలకు డబ్బులు పడ్డాయా లేదా అని చూసుకోవాలన్నా పాత మండలం పీఏపల్లికి పోవాల్సి వస్తుందని కొత్త మండలంగుడిపల్లిలోనే ఈజీఎస్ (ఉపాధి హామీ) కార్యాలయం ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు కోరుతున్నారు. మండలం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావొస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం గుర్తించలేదని, దీంతో మండలం ఏర్పడినందుకు సమస్యలు తీరుతాయనుకుంటే ప్రతి పనికి పాత మండలానికే వెళ్లాల్సి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుడిపల్లి మండలంలో మౌలిక వసతులు, కార్యాలయాలు, అధికారులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే గుడిపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన పోలీస్ స్టేషన్ ఇంకా పెద్ద అడిశర్లపల్లి మండలం అంగడిపేటలో కొనసాగుతోంది. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ఇక్కడికే వెళ్లాల్సి వస్తోంది.

'ఉపాధి' కార్యాలయం ఏర్పాటు చేయాలి



మండలంలో ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు అయినప్పటికీ ఈజీఎస్ కార్యాలయం లేకపోవడంతో పాత మండలానికి వెళ్లాల్సి వస్తుంది. గుడిపల్లి మండలంలోనే ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఉపాధిహామీ కూలీల సమస్యలు తీర్చాలి.

-బోడ నాగరాజు, గుడిపల్లి

సాఫ్ట్‌వేర్ మార్పు చేయాలి



మండలం ఏర్పాటు చేయక ముందు 31 గ్రామ పంచాయతీలతో ఈజీఎస్ కార్యాలయం పీఏపల్లిగా సాఫ్ట్‌వేర్ రూపొందింది. ఆ గ్రామ పంచాయతీలను సాఫ్ట్‌వేర్ నుంచి తొలగించి గుడిపల్లి మండలానికి కొత్త సాఫ్ట్‌వేర్ రూపొందించాలి. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొత్త మండలంలో ఈజీఎస్ సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేస్తే గుడిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ కార్యాలయం ఏర్పడుతుంది. సిబ్బంది అక్కడ పనులు చేస్తారు. - శ్రీనివాస్, ఉపాధి హామీ ఏపీవో

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



చింతపల్లి: తీదేడులో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి):గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.మండలంలోని తీదేడు, నెల్వలపల్లి, ఉప్పరిపల్లి, తిర్మాలపురం గ్రామాల్లో రూ.57 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతం అలివేలూసంజీవరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, కాసారపు వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచి కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, అంగిరేకుల గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు జంగిటి నరసింహ పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని కొల్‌ముంతలపహాడ్ మంత్రియతండాలో జిల్లా స్థాయి ప్రీమియర్ లీడ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు తమలోని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆలంపల్లి నర్సింహా, వేమన్‌రెడ్డి, యుగేంధర్‌రెడ్డి, యాదగిరి, రవినాయక్, లాలునాయక్ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ కార్మికులందరికీ వైద్య బీమా చేయిస్తా

మిర్యాలగూడ రూరల్, మే 21(ఆంధ్రజ్యోతి): బీఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మల్టీపర్పస్ కార్మికులందరికీ వైద్య బీమా చేయిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పారిశుధ్య తడి,పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, వర్మీ కంపోస్ట్ తయారీపై పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, మల్టీపర్పస్ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మల్టీపర్పస్ సిబ్బందిని ఎమ్మెల్యే సన్మానించి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ కార్మికులు గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మల్టీపర్పస్ సిబ్బందికి బీఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యబీమా చేయించి ప్రతిసంవత్సరం రూ. 470లతో రెన్యువల్ చేయిస్తానన్నారు. మల్టీ పర్పస్ కార్మికులందరికీ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం జీతం ఇవ్వనుందన్నారు.

మాజీ ఎమ్మెల్యే భగత్ వ్యాఖ్యలు అర్థరహితమైనవి

హాలియా,మే 21(ఆంధ్రజ్యోతి): సాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమైన అవగాహన లేని ఆరోపణలు అని హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్‌యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. హాలియాలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి పథకంలో అర్హులు మాత్రమే చోటు ఉండాలి, ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు అనే భావనతో ప్రభుత్వం చేసే చర్యలను స్వాగతించలేని వారు నియోజకవర్గ నాయకుడిగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఏదైనా చర్చ చేయాలనుకుంటే ఆధారాలతో అవగాహనతో మాట్లాడాలన్నారు. మాట్లాడిన ప్రతి వ్యాఖ్య నిరాధారమైనవని నిరూపించడానికి మేము సిద్ధమని, తాను కూడ వేదిక చెపితే మేధావుల సమక్షంలో చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు భానుచందర్‌రెడ్డి, జవహర్‌నాయక్, నకిరేకంటి సైదులుమాదిగ, చెరుపల్లి ముత్యాలు, మజాహర్ మొయినుద్దీన్, అన్వర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి



రికార్డులను పరిశీలిస్తున్న జేడీఏ పాల్వాయి శ్రావణ్‌కుమార్

కొండమల్లేపల్లి, మే21, (ఆంధ్రజ్యోతి) : ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించిన ఆయన మాట్లాడారు. రైతులు విత్తనాలు కొనుగోలుకు సంబంధించి రశీదు పొందాలని, ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లి విత్తనాలు కొనుగోలు చేయాలని, డీలర్లు ఈ-పాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు. ఆయన వెంట ఏవో వై.జానకిరామలుఉ, ఏఈవో డీలర్లు తదితరులున్నారు.

మిషన్ ఇంద్రధనస్సు రెండో విడుత ప్రారంభం



కొండమల్లేపల్లి పీహెచ్‌సీలో టీకా వేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

కొండమల్లేపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): మిషన్ ఇంద్రధనస్సు రెండో విడుత కార్యక్రమాన్ని కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం మే 21 నుంచి 28 వరకు కొనసాగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశవర్కర్ల ద్వారా గర్భిణులు చంటి పిల్లల నుంచి 10 ఏళ్ల వయస్సున్న పిల్లల వరకు ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు చెప్పారు కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి కల్యాణ్ చక్రవర్తి, కేశ రవి, ప్రో గ్రాం ఆఫీసర్ ఎస్.పద్మ, కృష్ణకుమారి, డీపీవో విష్ణు, డీపీఎల్ఎం జి. రాము, ఉద య్, వైద్యాధికారి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా రామలింగం




రామలింగం, నర్సిరెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,మే21(ఆంధ్రజ్యోతి): బీజేపీ మండలాధ్యక్షుడిగా మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన వలసాని రామలింగం నియమితులయ్యారు. అలాగే పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా అంగడిపేట ఎక్స్‌రోడ్డుకు చెం దిన వంగాల ప్రతాప్‌రెడ్డి తండ్రి నర్సిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధి కోసం నిరంతరంగా కష్టపడి పనిచేస్తానన్నారు. తమ నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ చనమోని రాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీచైతన్య పాఠశాల కార్యాలయం సీజ్

హాలియా,మే 21(ఆంధ్రజ్యోతి): హాలియా మునిసిపాలిటీలో అనుమతులు లేకుండా అడ్మిషన్ తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల కార్యాలయాన్ని సీజ్ చేసినట్లు ఎంఈవో గుండా కృష్ణమూర్తి తెలిపారు. కార్యాలయం తెరిచినా, గ్రామాల్లో ప్రచారం చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత మాత్రమే అడ్మిషన్లు తీసుకోవాలని సూచించారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు



కొండమల్లేపల్లిలో అరెస్టు అయిన బీజేవైం నాయకుల

కొండమల్లేపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకంగా బుధవారం నల్లగొండ ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు నేపథ్యంలో అడ్డుకునేందుకు వెళ్తున్న బీజేవైఎం మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నెల్లికంటి గోపి, ఏరుకొండ అజయ్, నీలకంఠం అజయ్, కోమండ్ల అరవింద్, శ్రీశాంత్ తదితరులున్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి



మిర్యాలగూడలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

దేవరకొండ, మిర్యాలగూడ, చింతపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని దేవరకొండ, మిర్యాలగూడ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ, దేవరకొండలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొని రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేమన్నారు. దేవరకొండ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ.యూనుస్, దొంతినేని వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాస్‌యాదవ్, రాంసింగ్, హరికృష్ణ పాల్గొన్నారు. మిర్యాలగూడ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, షైబూబ్ అలీ, స్కైలాబ్ నాయక్, వెంకటేశ్‌గౌడ్, తలకొప్పుల సైదులు, సలీం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ త్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, మాజీ సర్పంచి అంగిరేకుల గోవర్ధన్, పూరె లక్ష్మణ్, మాస భాస్కర్, ఎండి.ఖలీల్‌బేగ్, రషీద్, పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులతో అకాల వర్షం



తిరుమలగిరి (సాగర్) బర్లబందం వద్ద రాజవరం మెయిన్ రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు

దేవరకొండ, మే 21 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలోని పలు మండలాల్లో బుధవారం వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. కొంత కాలంగా ఎండవేడిమికి ఇబ్బందులు పడిన ప్రజలు వర్షం కారణంగా ఉపశమనం పొందారు

రంగుండ్ల తండాలో ముంచెత్తిన వరద

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని ఎల్లాపురంతండా శివారులోని వాముగట్టు, కొనేటిపురం శివారులోని తిరుమలయ్య గట్లపై బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో గట్లపై నుంచి వర్షపునీరు పెద్ద ఎత్తున వేగంగా కిందకు జాలువారి మంతాలోనికుంట వాగు నుంచి పొలాల మీదుగా రంగుండ్లతండాలోని పలు వీధులను ముంచెత్తింది. దీంతో రంగుండ్లతండాలోని ప్రాథమిక పాఠశాల బ్రిడ్జి దగ్గర నుంచి మెయిన్ సెంటర్‌లోని బ్రిడ్జి వరకు వరద పారింది. ఇదే వరద సేవాసాద్ ఆలయం మీదుగా ప్రవహించి లక్ష్మీపురంతండాకు వెళ్లే దారి గుండా పొలాల మీదుగా పెద్ద ఎత్తున ప్రవహించి మండల కేంద్రంలోని బర్లబందం వద్ద రాజవరం మెయిన్‌రోడ్డును ముంచెత్తింది. దీంతో సుమారు 2గంటల పాటు మండల కేంద్రం నుంచి కొంపల్లి, రాజవరం మీదుగా డొక్కలబాయితండా వరకు గల సుమారు పది గ్రామాలకు చెందిన వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. బర్లబందం మీదుగా ప్రవహించిన వరద నీరు సమీపంలోని తిరుమలగిరి పెద్ద చెరువులోకి చేరింది. దీంతో వర్షాకాలం ప్రారంభం కాకముందే పెద్ద చెరువు జలకళతో నిండుకుండలా తలపించింది. అలాగే మండలంలోని కృష్ణపట్టితోపాటు పలు తండాల్లో, గ్రామాల్లో కూడా భారీ వర్షం కురిసింది. వేసవి కాలంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఉపశమనం పొందారు.

● నాగార్జునసాగర్: ఎండల వేడిమితో అల్లాడిపోయిన ప్రజలు బుధవారం మధ్యాహ్నం ఒక్క సారిగా వర్షం పడింది. సాగర్‌లో బుధవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో మూడు నెలలుగా ఎండ వేడిమికి వేడెక్కిన భూమి ఒక్కసారిగా చల్లబడింది. 2 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు

మల్లూ్సర్ ఆశయాలను సాధించాలి : జూలకంటి

మిర్యాలగూడ రూరల్, మే 21(ఆంధ్రజ్యోతి): సీపీఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం మండల నాయకులు షేక్ మల్సూర్ ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో షేక్ మల్సూర్ సంతాపసభలో ఆయన మాట్లాడారు. చివరి శ్వాస వరకు ఎర్రజెండా పట్టుకొని పేద ప్రజల సమస్యల కోసం ఉద్యమాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు పాదూరి శశిధర్‌రెడ్డి, అయూబ్, నాగుల్ హుస్సేన్, శ్రీనివాస్, మన్మథరెడ్డి, బొంగరాల హరికుమార్, వెంకటేశ్వర్లు, రమణ, పాల్గొన్నారు.

పథకం ఆదర్శం.. పనులు ఆలస్యం

(5వ పేజీ తరువాయి)

వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గంలో 261 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 31 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కొండమల్లేపల్లి, చింతకుంట్ల, దేవరకొండ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలతోపాటు మరికొన్ని ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరవడ్డాయి. కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయి. కొండమల్లేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోనే రికార్డుస్థాయిలో 1,100 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపడా లేవు. దేవరకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 'మన ఊరు, మనబడి' పథకంలో భాగంగా రూ.50లక్షలతో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు. అదనపు తరగతి గదులు నిర్మాణం మధ్యలోనే నిలిపివేశారు. నిధుల కొరత కారణంగా కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపడా లేవు. దీంతోపాటు తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

చౌటుప్పల్: మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరవడ్డాయి. నాంపల్లి మండలంలో మొత్తం 38 పాఠశాలలు ఉన్నాయి. ఉన్నత పాఠశాలలు మూడు, ప్రాథమిక పాఠశాలలు 29, ప్రాథమికోన్నత పాఠశాలలు నాలుగు ఉన్నాయి. స్వాములవారి లింగోటం ప్రాథమిక పాఠశాలలో ఒకే తరగతి గది ఉంది. అందులో 60 మంది విద్యార్థులు చదువుతున్నారు. 'మన ఊరు, మన బడి' కింద పాఠశాలకు భవనం మంజూరైనా బిల్లులు రాక పనులు మధ్యలోనే నిలిచాయి. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 300 పైచిలుకు మంది విద్యార్థులకు కేవలం రెండు మూత్రశాలలు మాత్రమే ఉన్నాయి. దామెర గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేక మందుబాబులకు అడ్డాగా మారింది. చండూరు మండలంలో మొత్తం 28 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 17 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, ఆరు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. చండూరు, చామలపల్లి ఉన్నత పాఠశాలలో వంట గదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరుబయటే కట్టెల పొయ్యి మీద విద్యార్థులకు వంట చేస్తున్నారు. అదేవిధంగా మరికొన్ని ప్రాథమిక పాఠశాలలో కూడా వంట గదుల సమస్య ఉంది.

● మర్రిగూడెం మండలంలో మొత్తం 30 పాఠశాలలు ఉన్నాయి. అందులో ప్రాథమిక 18, ప్రాథమికోన్నత ఐదు, ఉన్నత పాఠశాలలు ఏడు ఉన్నాయి. మర్రిగూడ, కొట్టాల, మేటి చందాపురం, సరంపేట, తూర్పుతండ, మోడల్ స్కూల్‌లో వంట గదులు లేవు. చెట్ల కింద వంట చేయాల్సి వస్తోంది. వర్షాలు పడ్డ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మోడల్ స్కూల్‌కు కృష్ణాజలాలు రావడం లేదు. తాగునీటిని విద్యార్థులు ఇంటి నుంచే తీసుకెళ్తున్నారు.

● సంస్థాన్ నారాయణపురం మండలంలో మొత్తం 47 పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక 38, ప్రాథమికోన్నత మూడు, ఉన్నత పాఠశాలలు ఆరు ఉన్నాయి. పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 150కి పైగా ఉంది. సరిపడా తరగతి గదులు లేవు. అదనపు తరగతి గదుల నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. లింగవారిగూడెం, మర్రిగూడెం ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థకు చేరాయి. వీటికి మరమ్మతులు చేయాల్సి ఉంది.

● చౌటుప్పల్ మండలంలో మొత్తం 36 పాఠశాలలు ఉన్నాయి. అందులో ఉన్నత పాఠశాలలో 16 ఉన్నాయి. మౌలిక వసతుల సమస్య పెద్దగా లేదు.

● మునుగోడు మండలంలో మొత్తం 41 పాఠశాలలు ఉన్నాయి. అందులో ఆరు ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. మునుగోడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ నిర్మించినా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేదు. దీంతో భోజనం చెట్ల కిందనే చేస్తున్నారు. ఊకొండి ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేదు. కిష్టాపురంలోని ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మాణం అసంపూర్తిగా ఉంది.

● గట్టుప్పల్ మండలంలో మొత్తం 11 పాఠశాలలు ఉన్నాయి. నాలుగు ఉన్నత, ఆరు ప్రాథమికోన్నత, ఒక ప్రాథమిక పాఠశాల ఉంది. వెల్మకన్నె, నామాపురం ఉన్నత పాఠశాలల్లో మూత్రశాలలు లేవు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గట్టుప్పల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేవు. మరో పక్షం రోజుల్లో పాఠశాలలు ప్రారంభమవుతున్న తరుణంలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.